ఈనాడు ఆదిలాబాద్

బుధవారం 16 ఆగస్టు 2017 | 16 పేజీలు



వేడుకలను తిలకిస్తున్న మంత్రి రామన్న, జడ్పీ ఛైర్‌పర్సన్ శోభారాణి, పాలనాధికారి బుద్ధప్రకాశ్ ఎం.జ్యోతి, ఎస్పీ శ్రీనివాస్, ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక, ఎమ్మెల్యే బాపురావు



ప్రసంగిస్తున్న జోగు రామన్న

ప్రగతి బాటలో పయనం..

- ప్రజల భాగస్వామ్యంతో ముందుకు
- స్వాతంత్ర్య దిన వేడుకల్లో మంత్రి జోగురామన్న

ఈనాడు–ఆదిలాబాద్

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నామని.. ప్రజల భాగస్వామ్యంతోనే ప్రగతి ఫలాలు అందరికీ చేరేవిధంగా ప్రయత్నిస్తున్నామని మంత్రి జోగు రామన్న తెలిపారు.

ప్రభుత్వం అవలంబిస్తున్న పారదర్శక విధానాలు.. పటిష్టమైన ఆర్థిక క్రమశిక్షణ వల్ల మంచి ఫలితాలు సాధిస్తున్నామన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల రూపకల్పనలో నూతన ఒరవడిని సృష్టిస్తున్నామని.. మన పథకాలకు దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుతున్నట్లు మంత్రి చెప్పారు. రాబోయే రోజుల్లో జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా కేంద్రంలోని పోలీసు కవాతు మైదానంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమానికి జిల్లాపరిషత్ అధ్యక్షురాలు శోభారాణి, ఎంపీ.గోడం నగేశ్, బోథ్ శాసనసభ్యుడు రాఠోడ్ బాపురావు, జిల్లా పాలనాధికారి బుద్ధప్రకాశ్ ఎం. జ్యోతి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక, జిల్లా పోలీసు అధికారి శ్రీనివాస్, జేసీ కృష్ణారెడ్డి, డీసీసీబీ అధ్యక్షుడు దామోదర్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి జోగు రామన్న పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి గురించి వివరించారు. అనంతరం వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన శకటాలను ప్రదర్శించారు. చిన్నారి బాలబాలికల నృత్యాలు అలరించాయి.

ఇంటింటికి నల్లా నీళ్లు..

కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం గత ఆర్థిక సంవత్సరంలో 21శాతం ఆదాయ వృద్ధి రేటులో

(మిగతా 7లో)



ఆదిలాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు

వృథా.. అవగాహన లేక అనర్థం!

- ఉపాధి సిబ్బందిని వినియోగించుకోవడంలో నిర్లక్ష్యం
- చెత్తనిల్వ కేంద్రాల ఏర్పాటులో తీవ్ర జాప్యం
- పంచాయతీల్లో నిరుపయోగంగా రిక్షాలు



జైనథ్ మండలంలోని ఖాప్రి గ్రామంలో డంపింగ్‌యార్డు నిర్మాణాన్ని చేపట్టకపోవడంతో పాటు మురుగు కాల్వలు లేకపోవడంతో రహదారిపైనే చెత్తాచెదారం

ఆదిలాబాద్ అర్బన్, న్యూస్‌టుడే

వ్యర్థాన్ని ఉపయోగించుకుంటే అనేక ప్రయోజనాలు ఉంటాయి. ప్రభుత్వాలు ఇందుకు అవకాశాలు కల్పిస్తున్నాయి. వీటిని అందిపుచ్చుకోవడంలో అధికారులు అలసత్వం వహిస్తే.. వినియోగించుకోవడంలో ఆయా గ్రామాల సర్పంచులు విఫలమవుతున్నారు. పట్టణాల మాదిరిగానే గ్రామాల్లోనూ ఇంటింటికి చెత్త సేకరించేందుకు ప్రభుత్వం ఉపాధి కూలీలను వినియోగించుకోవచ్చని ఆదేశాలు జారీ చేసింది. కానీ డంపింగ్ యార్డుల ఏర్పాటులో జాప్యంతో పాటు ప్రభుత్వ స్థలాల గుర్తింపులోనూ జాప్యమవుతోంది. ఫలితంగా గ్రామాలకు అభివృద్ధి ఫలాలను అందించాలనే ప్రభుత్వ ఆశయానికి అవరోధాలు ఏర్పడుతున్నాయి. ప్రభుత్వం కల్పించిన సౌకర్యంపై గ్రామాల్లో అవగాహన కల్పించాల్సిన కింది స్థాయి అధికారులు దీనిపై దృష్టిసారించకపోవడంతో ముందుకు సాగడం లేదు. గ్రామాల్లో పారిశుద్ధ్యం నిర్వహణ, డంపింగ్‌యార్డుల సద్వినియోగంతో కలిగే ప్రయోజనాలపై 'న్యూస్‌టుడే' కథనం.



తాంసి మండలం బండల్‌నాగాపూర్‌లో మూలనపడిన చెత్తరిక్షాలు. డంపింగ్‌యార్డులు ఏర్పాటుచేస్తే ఈ రిక్షాలు వినియోగంలోకి వచ్చేందుకు ఆస్కారం ఉంటుంది.

గతంలో పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులతోపాటు ఇతర అభివృద్ధి పనులు చేపట్టాలన్నా.. ప్రత్యేకంగా కూలీలతో పనులు చేయించేవారు. వారికి కూలీలు డబ్బులు చెల్లించడం కూడా ఇబ్బందిగా మారేది. దీంతో

(మిగతా 7లో)

అవార్డు గ్రహీతకు అభినందనలు



ప్రభుత్వ చీఫ్ విప్ ఓదెలు, ఎమ్మెల్యే దివాకర్‌రావు, కలెక్టర్ ఆర్వీ కర్ణన్ గార్ల చేతుల మీదుగా Best Doctor అవార్డు అందుకుంటున్న డా॥ శృతి గోలి (Gynaecologist), మంచిర్యాల

అతితక్కువ సమయంలోనే మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉత్తమ సేవలు అందించినందులకుగాను ప్రతిభా ప్రశంసా అవార్డును అందుకున్న శ్రీమతి డా॥ శృతి గోలి (స్త్రీ వైద్య నిపుణురాలు) గారికివే మా హార్దిక శుభాకాంక్షలు. మునుముందు ఇలాంటి అవార్డులు మరెన్నో అందుకోవాలని మనసారా ఆకాంక్షిస్తూ...

గోలి తిరుపతి, అడ్వకేట్, ఆదిలాబాద్ - గోలి కిరణ్మయి
గోలి కృష్ణచైతన్య, కార్తికేయన్
గోలి రాము, గోలి లక్ష్మణ్, గోలి దేవేందర్‌బాబు
జవ్వాజి మనోహర్ - మంజుష, గోనుకుంట్ల నాగ ప్రభాకర్‌రావు

Lekha Ads, MNCL-9849730320

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

ఉత్తమ పనితీరుకు పురస్కారం

- ✦ అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు
- ✦ ప్రదానం చేసిన మంత్రి జోగు రామన్న



స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు కవాతు మైదానంలో మంత్రి జోగు రామన్న, బోథ్ ఎమ్మెల్యే బాపురావు, పాలనాధికారి బుద్ధప్రకాశ్ ఎం.జ్యోతి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక, జిల్లా ఎస్పీ శ్రీనివాస్ చేతుల మీదుగా పురస్కారాలు అందుకుంటున్న జిల్లా సంయుక్త పాలనాధికారి కృష్ణారెడ్డి..



పురస్కారాలు అందుకుంటున్న అశోక్(రిమ్స్ సంచాలకుడు), కొండల్‌రావు(డీఎఫ్ఓ), జయచందర్(టీఎస్‌జీఎల్ఐ అధికారి), సూర్యనారాయణ (ఆర్డీఓ ఆదిలాబాద్), విద్యాసాగర్(ఆర్డీఓ ఉట్నూరు), మారుతి(ఎస్ఈ పంచాయతీరాజ్)

ఆదిలాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలోని వివిధ ప్రభుత్వశాఖల్లో ఉత్తమ పనితీరు కనబర్చి ప్రజలకు సేవలందించిన అధికారులు, సిబ్బందికి పురస్కారాలు లభించాయి. జిల్లావ్యాప్తంగా ఆయా శాఖలకు చెందిన 207 మంది అధికారులు, సిబ్బందికి అందజేశారు. వీరితో పాటు 21మంది పోలీసు అధికారులకు సైతం ఈ ప్రశంసాపత్రాలు దక్కాయి. మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీసు కవాతు మైదానంలో నిర్వహించిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మంత్రి జోగు రామన్న వీటిని ప్రదానం చేశారు. జిల్లా పరిషత్తు అధ్యక్షురాలు వల్లకొండ శోభారాణి, బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, జిల్లా పాలనాధికారి బుద్ధప్రకాష్ ఎం.జ్యోతి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక, జిల్లా ఎస్పీ శ్రీనివాస్‌లు వీటిని అందజేశారు. శాఖల వారిగా ప్రశంసాపత్రాలు పొందిన వారి వివరాలు ఇవి..

రెవెన్యూశాఖలో...

పాలనాధికారి క్యాంపు కార్యాలయం: డి.హన్మంతరావు, పి.విలాస్‌వర్మ (టెక్నికల్ మేనేజర్), అబ్దుల్‌ముకీమ్(ఆఫీస్ సబార్డినేట్), ఎ.పొచ్చన్న(ఆఫీస్ సబార్డినేట్), రాందాస్(కుక్), జె.అరుణ(మాలి). మహేష్(ఎంఆర్ఐ, బేల), సరిత(సీ.అ., ఆదిలాబాద్), జి.సిదార్థ(జూ.అ.ఆదిలాబాద్), అనీస్ (వీఆర్ఓ, సాకెర), డి.దయాకర్ (కంప్యూటర్ ఆపరేటర్, ఆదిలాబాద్ రూరల్),

రెవెన్యూ డివిజన్ ఉట్నూర్: ఎం.సోము (తహసీల్దార్, నార్నూర్), విశ్వనాథ్(డీటీ, ఉట్నూర్), యాదవరావు(ఆర్ఐ, ఉట్నూర్), సాయన్న(సీ.అ,ఉట్నూర్), జీవన్‌జ్యోతి(వీఆర్ఓ, ఉట్నూర్).

జిల్లా న్యాయశాఖ: బి.సాంబశివ్ (పర్యవేక్షకుడు), డి.నవనీత్ (జూ.అ.), ఎండీ.ఇక్బాల్ (ఫీల్డ్ అసిస్టెంట్), ఎ.రాజన్న (ప్రాసెస్ సర్వర్), జి.ఆదిత్య (అటెండర్), కేంద్రె అంగద్ (న్యాయవాది, బోథ్), కె.పావని (సీ.అ), బి.శ్రీధర్ (టైపిస్ట్, బోథ్)

హ్యాండ్లూమ్, టెక్స్‌టైల్స్: కె.హేమలత(జూ.అ, కరీంనగర్)

భూగర్భగనుల శాఖ: ఎండీ.అల్తాఫ్‌హుస్సేన్(చౌకిదార్)

కాకతీయ యూనివర్సిటీ: కె.రమేష్(ఎన్ఎస్ఎస్, కార్యక్రమ సమన్వయకర్త)

రిజిస్ట్రేషన్ శాఖ: దినేష్‌కుమార్(జూ.అ, సబ్‌రిజిస్టర్ కార్యాలయం, బోథ్)

సర్వే అండ్ ల్యాండ్ రికార్డులు: పి.సుభాష్ (పర్యవేక్షకుడు, ఆదిలాబాద్)

108సర్వీస్: రేఖ అలోరే (ఈఎంటీ, ఆదిలాబాద్), అబ్దుల్ సమద్(పైలట్, ఆదిలాబాద్)

పంచాయతీరాజ్ ఇంజినీరింగ్: కె.జగదీశ్వర్ (డీఈఈ), గులాబ్‌సింగ్ (ఏఈఈ, తాంసి)

ప్రిసన్స్ డిపార్ట్‌మెంట్: కె.మల్లేష్ (వార్డర్), బి.భాస్కర్ (వార్డర్)

ఆబ్కారీశాఖ: ఎల్. విఠల్ (అసిస్టెంట్ కమిషనర్), నరేష్ (ఏసీ)

ప్రజారోగ్యం, మున్సిపల్‌శాఖ: టి.ఓంప్రకాష్ (ఏఈఈ), సయ్యద్ ఇలియాస్ (సీ.అ)

జిల్లా పౌరసంబంధాలశాఖ: ఈ.విష్ణువర్ధన్ (ఫోటోగ్రాఫర్), వి.శంకర్ (ఆఫీస్ సబార్డినేట్), ఎం.ఏకవీర (నృత్య శిక్షకురాలు)

రిమ్స్ డిపార్ట్‌మెంట్: ఎం.నాగేశ్వర్‌రావు (అసిసోయేట్ ప్రొఫెసర్), మేఘ (ఏఎన్ఎం)

వైద్య విధాన పరిషత్ : సి.వేణుగోపాలకృష్ణ (పీడియాట్రిషియన్), ఓ.శ్రీనివాస్ (జూ.అ)

బీసీ సంక్షేమశాఖ: బి.భాగ్యలక్ష్మి (ఏఓ), శ్రీవాణి (హెచ్‌డబ్ల్యూఓ), సలీం (కుక్)

సీఐడీ కరీంనగర్: జి.చంద్రశేఖర్ (సబ్‌ఇన్స్‌పెక్టర్), సి.నారాయణగౌడ్ (సబ్‌ఇన్స్‌పెక్టర్), జి.గంగయ్య (అసిస్టెంట్ సబ్‌ఇన్‌స్పెక్టర్)

వాణిజ్య పన్నులశాఖ : జె.వెంకటస్వామి (సీ.అ), డబ్ల్యూ.కాంతారావు (జూ.అ), ఎం.సుచిత్ర (జూ.అ)



ఉత్తమ పురస్కారం అందుకుంటున్న రవీందర్‌రెడ్డి (ప్రధానోపాధ్యాయుడు గిమ్మ), శంకరయ్య (ఎఫ్‌బీఓ), మంత్రి నారాయణ (జమేదార్)



(వరుసగా) చౌహన్(ఎస్ఈ విద్యుత్‌శాఖ), కిషన్(ఈడీ, దళితశాఖ), బి.రమేష్(ఈఈ, టీడబ్ల్యూ ఉట్నూరు), మేఘనాథ్(బీసీ సంక్షేమాధికారి), సీతారాములు (ప్రిన్సిపల్ పోలీసు శిక్షణకేంద్రం), సాధన(ఉప వైద్యాధికారిణి), ప్రవీణ్(సంచాలకుడు, బీసీ స్టడీ సర్కిల్)



మల్లారెడ్డి(జైలుశాఖ పర్యవేక్షకుడు), తనూజ(జిల్లా పౌరసరఫరాల అధికారిణి), భాగ్యలక్ష్మీ(బీసీ సంక్షేమశాఖ పర్యవేక్షకురాలు), కల్పన(ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయ సహాయ మేనేజరు), వేణు(ఎంవీఐ), విజయ్‌కుమార్(డీఈ, విద్యుత్‌శాఖ), శంకర్(ఎస్సీ కార్పొరేషన్ ఈఓ), నర్సింహారెడ్డి(డీఎస్పీ సీసీఎస్)

సంయుక్త పాలనాధికారి క్యాంపు కార్యాలయం: పెద్దన్న(వీఆర్ఏ), గణేష్(ఆఫీస్‌సబార్డినేట్).

పాలనా ప్రాంగణం: ఆర్.అరవింద్(పర్యవేక్షకుడు.సి), డి.రోహిత్(డీటీ), స్వాతి(డీటీ), ఎస్.అరుణ(సీ. అ. (సీనియర్ అసిస్టెంట్)), డి.స్నేహిత(జూ.అ(జూనియర్ అసిస్టెంట్)), జైతు (రికార్డు అసిస్టెంట్), యాసిన్(సీసీ,డీఆర్ఓ), శేఖర్(ఓఎస్), బండి రవి(ఈడీఎం), ఎన్.గజానన్(మీసేవా,వీఎల్ఈ), వి.స్వరూప(ఓఎస్ఎస్,సీఎస్‌సీ.వీఎల్ఈ)

రెవెన్యూ డివిజన్ ఆదిలాబాద్: రాంరెడ్డి(తహసీల్దార్, తాంసి), మధుకర్(డీటీ, ఆదిలాబాద్ గ్రామీణం), రాథోడ్ రాజేశ్వరి (ఎంఆర్ఐ, బజార్‌హత్నూర్), బూస

వ్యవసాయశాఖ: ప్రమోద్‌రెడ్డి (మండల వ్యవసాయ అధికారి), పి.సంధ్యారాణి (ఏఈఓ, కోకస్‌మన్నూర్)

ఆయూష్ శాఖ: డా.సిహెచ్.ఉదయపద్మ (మెడికల్ అధికారి), వి.శ్రావణి (కంపౌండర్)

పౌరసరఫరాల శాఖ: జి.తనూజ(ఇన్చార్జి పౌరసరఫరాల అధికారి), యు.జ్యోత్స్న (డీటీ)

నీటిపారుదలశాఖ: జి.ప్రియాంక (ఏఈఈ), ఎం.పీతాంబర్(జూ.అ)

పంచాయతీరాజ్ శాఖ: గుమ్మడి భాగ్యమ్మ (సర్పంచి), కె.లావణ్య (పంచాయతీ కార్యదర్శి)

విద్యాశాఖలో: పి.అశోక్ (పీజీహెచ్ఎం), ఎస్.రాజేశ్వర్ (సీసీ, డీఈఓ), సలీం (కంప్యూటర్ ఆపరేటర్)

అగ్నిమాపకశాఖలో : డి.ప్రభాకర్ (లీడింగ్ ఫైర్‌మెన్), కె.రాజశేఖర్ (ఫైర్‌మెన్), డి.సురేష్‌బాబు (డ్రైవర్ ఆపరేటర్)

పశుసంవర్ధకశాఖలో : పర్వేజ్‌అహ్మద్ (వెటర్నరీ అసిస్టెంట్, సర్జన్), సి.వసంత్‌రావు (వెటర్నరీ స్టాక్ అసిస్టెంట్, శాంతాపూర్), ఎస్.పవన్‌కుమార్ (సీనియర్ సబార్డినేట్)

విద్యుత్తుశాఖలో : వి.విజయ్‌కుమార్ (డీఈ, టెక్నికల్), పి.శ్రీనివాస్ (జేఏఓ), డి.శ్రీనివాస్ (ఏఈ, ఎంఆర్‌టీ).

జిల్లా అధికారులు: జీవీఎస్ఆర్‌కే ప్రసాద్ (లీడ్‌బ్యాంకు మేనేజర్), లాల్‌సింగ్ చౌహాన్ (జిల్లా ఆడిట్ అధికారి), బి.సత్యవతి (ఏటీడీఓ,ఉట్నూర్), దేవేందర్‌రెడ్డి(డీఈ, ఆర్‌డబ్ల్యూఎస్), నాగారావు (ఏపీఓ జనరల్,ఉట్నూర్), సుమనస్పతిరెడ్డి(ఆల్ఇండియా రేడియో), ప్రీతం ఉద్యానవన శాఖ సైంటిస్టు), రామకృష్ణ (ఏపీడీ ఏఓ, ఉట్నూర్), భీము(ఏఓ, ఐటీడీఏ, ఉట్నూర్), టి.నారాయణ(టీటీడబ్ల్యూఆర్‌జేసీ, ఉట్నూర్), ఏ.లక్ష్మి(ప్రిన్సిపల్, బాలికల గురుకుల పాఠశాల, ఆదిలాబాద్)

రోడ్లు భవనాలశాఖ: దీప్తి (ఏఈఈ), ఆర్.సురేష్ (డీఈఈ), కె.అరవింద్(ఏఈఈ)

ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ: బి.శ్రీను (సీఅ), ఎ.శ్యామల(ఏఈ), సయ్యద్‌పాషా(ఆఫీస్‌సబార్డినేట్)

ట్రాన్స్‌పోర్ట్ శాఖ: పి.వేణు (ఎంవీఐ), సిరాజ్‌ఉర్‌రహమాన్(ఏఎంవీఐ), మోహన్‌సింగ్‌రాథోడ్(ఏఓ)

మాధ్యమిక విద్యాశాఖ : సి.రవీందర్‌కుమార్(ప్రిన్సిపల్), మారుతి (అధ్యాపకుడు), మధుకర్‌రావు (ఏఓ), సంతోష్‌కుమార్(జూ.అ)

జిల్లా పరిషత్ : ఎ.భూమయ్య (ఎంపీడీఓ, తాంసి), వెంకటేశ్వర్లు (పర్యవేక్షకుడు), ఎం.ఏ.సలీం(సీ.అ), ఏ.స్వామి (ఆఫీస్‌సబార్డినేట్)

టీఎస్ ఆర్టీసీ: కె.కల్పన (అసిస్టెంట్ మేనేజర్), కె.నారాయణ (జూ.అ), ఎస్‌కె.యూసుఫ్(డ్రైవర్), విజయశ్రీ(కండక్టర్)

ట్రెజరీ, అకౌంట్స్‌డిపార్ట్‌మెంట్: కె.ఆంజనేయ ప్రసాద్ (ఎస్‌టీఓ), మసి మహమ్మద్‌ఖాన్(ఓఎస్), ఎన్.శ్రీధర్(సీ.అ), జే.రాజేశ్వర్(ఏటీఓ)

ట్రైబల్‌వెల్ఫేర్ ఉట్నూర్: టి.శ్రీనివాస్ (ప్రిన్సిపల్), ఎ.శ్రీనివాసస్వామి (అధ్యాపకుడు), నాగేశ్వర్‌రావు (పీజీటీ), కె.సుంగు (ఓఎస్)

వైద్యఆరోగ్యశాఖ: సుమంత్(మెడికల్ అధికారి), రమణ(డాటామేనేజర్), హుల్దరాణి(ఏఎన్ఎం), సుజాత(ఏఎన్ఎం), భువన(ఆర్ఎంఎన్‌సీహెచ్, ఉట్నూర్), సంధ్యారాణి (ఆశ)

అటవీశాఖ : బి.శంకరయ్య (ఎఫ్‌బీఓ), రమేష్‌రావు(ఎఫ్ఆర్ఓ, ఉట్నూర్), గులాబ్‌సింగ్(ఎఫ్ఆర్ఓ), రవీందర్‌రాథోడ్(సీ.అ), కె.దత్తాత్రేయ(సీ.అ), ఫారుఖ్‌అలీ(డీపీఓ), సలీం(జమ్మేదార్)

గ్రామీణాభివృద్ధిశాఖ: భవిత(మండల సమాఖ్య), ధనలక్ష్మి(వీఓ), సరస్వతి(ఎస్‌హెచ్‌జీ, బెల్లూరి), శ్రీసాయి(ఎస్‌హెచ్‌జీ, సీతాగొంది), టి.దయాకర్(ఏపీఎం), వెంకట్‌రెడ్డి(సీసీ), శ్రీనివాస్‌రెడ్డి(సీసీ), ఆశన్న(బ్యాంకు మేనేజర్), శివాజీ(ఏపీఓ), వెంకటరమణ(ఈసీ), సాజిద్‌అహ్మద్‌ఖాన్(టీఏ), మహేందర్ (ఎఫ్ఏ), సత్యనారాయణ(కంప్యూటర్ ఆపరేటర్)

తెలంగాణ సాంఘిక సంక్షేమశాఖ: ఎస్.స్వప్న(సీఆర్‌టీ, ఆదిలాబాద్), ఎస్.సూర్య(అటెండర్, బోథ్)

స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు: అమృత్‌రావు (సీడబ్ల్యూసీ, ఛైర్మన్), డా.రమ అశోక్(ఛారిటుబుల్ ట్రస్టు), మీర్జాయాకూబ్‌బేగ్(సీడబ్ల్యూసీ సభ్యుడు), టి.రాజేంద్రప్రసాద్(ఛైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్), సైదులు (మారి ఎన్‌జీఓ), గాయత్రిదేవి(క్లాసికల్ సింగర్), మంజులత(ఛైల్డ్‌వెల్ఫేర్ లీగల్ అడ్వైజర్), కె.కేశవులు (విశ్రాంత ఉద్యోగి)...

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



పాలనాప్రాంగణంలో జెండా ఎగురవేస్తున్న జిల్లా పాలనాధికారి బుద్ధప్రకాశ్ ఎం.జ్యోతి, పాల్గొన్న అధికారులు

ఆదిలాబాద్ అర్బన్, న్యూస్‌టుడే

స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది మంగళవారం ఉదయం ఆయా కార్యాలయాల్లో శాఖాధికారులు జాతీయ పతాకం ఆవిష్కరించి వందనం సమర్పించారు.

పాలనాప్రాంగణంలో.. జిల్లా పాలనాధికారి బుద్ధప్రకాశ్ ఎం.జ్యోతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులు అంకితభావంతో పని చేసి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త పాలనాధికారి కృష్ణారెడ్డి, డీఆర్వో శంకర్, ఆర్డీఓ సూర్యనారాయణ, తహసీల్దార్ వర్మ, జిల్లా పౌరసంబంధాల శాఖాధికారి భీంకుమార్, పాలనా ప్రాంగణం ఏఓ సంజయ్‌కుమార్, పర్యవేక్షకులు సుశీల, అరవింద్‌కుమార్, ప్రభాకర్‌స్వామి, ఇన్‌ఛార్జి డీఎస్‌ఓ తనూజ, డీటీలు ప్రవీణ్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో.. జిల్లా విద్యాశాఖాధికారి కె.లింగయ్య జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఏడీ కిషోర్‌సింగ్ ఠాకూర్, పర్యవేక్షకులు సుధాకర్, మాధవి, సెక్టోరియల్ అధికారులు లస్మన్న, గజేందర్, ఏఎస్‌ఓ శ్రీహరిబాబు, ఓపెన్‌స్కూల్ సమన్వయకర్త అశోక్, ఉద్యోగులు తుషార్, ఆశన్న, విజయ్, రాజేశ్వర్, సిబ్బంది అక్బర్, ఫయిమ్, సలీం తదితరులు పాల్గొన్నారు.

పురపాలక కార్యాలయంలో.. పుర అధ్యక్షురాలు రంగినేని మనీష జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మంత్రి జోగు రామన్న, డీసీసీబీ అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, కమిషనర్ మారుతి ప్రసాద్, డీఈ కొండల్‌రావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు జగదీశ్వర్‌గౌడ్, అయాజ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డీఆర్‌డీఓ కార్యాలయంలో.. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో డీఆర్‌డీఓ రాజేశ్వర్ రాథోడ్ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో డీపీఎంలు గంగన్న, శేషరావు, శోభారాణి, హేమలత, ఏపీఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

డీపీఓ కార్యాలయంలో.. జిల్లా పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ అధికారి జితేందర్‌రెడ్డి జెండా ఆవిష్కరించారు. కార్యాలయ ఏఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీఓస్ కార్యాలయంలో.. టీఎన్జీఓస్ సంఘం జిల్లా అధ్యక్షుడు సంద అశోక్ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో సంఘం నేతలు ఎ.నవీన్, తిరుమల్‌రెడ్డి, గోపి, దీపక్, ముజఫర్, మోహన్, ఆశరెడ్డి, లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

డీపీవోలో జెండా ఎగురవేసిన జిల్లా పోలీసు ఉన్నతాధికారి శ్రీనివాస్

ఆదిలాబాద్ నేరవిభాగం: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయం (డీపీవో)లో ఎస్పీ శ్రీనివాస్ త్రివర్ణపతాకాన్ని ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ పోలీసులు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. జిల్లాలో పోలీసు వ్యవస్థ గతంతో పోలిస్తే కాస్త పటిష్టమైందన్నారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో జెండా ఎగురవేసి విద్యార్థులకు మిఠాయిలు తినిపించారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచి ఎస్సై అన్వర్ ఉల్‌ఖాన్, పోలీసు అసోసియేషన్ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో విద్యాశాఖాధికారి లింగయ్య, సిబ్బంది

రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో..

ఆదిలాబాద్ పట్టణం: స్వాతంత్ర్య వేడుకలను మంగళవారం రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. జాతీయ జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టడంలో కీలకపాత్ర పోషించిన మహాత్ముల విగ్రహాల దగ్గరకెళ్లి పూలమాల వేసి నివాళులర్పించారు.

★ తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని తెలంగాణ కూడలిలో మంత్రి జోగు రామన్న జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం అక్కడే తెరాస పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పుర అధ్యక్షురాలు మనీష, డీసీసీబీ అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు రాజన్న, మహిళా శిశుసంక్షేమ నిర్వాహకురాలు కస్తాల ప్రేమల, పార్టీ పట్టణాధ్యక్షుడు సాజిదోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

* భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు పాయల శంకర్ స్థానిక అంబేడ్కర్ కూడలిలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షుడు ఆకుల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి షెకావత్, నాయకులు మడావి రాజు, సుహాసినిరెడ్డి, గందే కృష్ణకుమార్, గందే విజయ్, అల్లూరి నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రెండు చోట్ల వేర్వేరుగా వేడుకలు జరుపుకొన్నారు. శాంతినగర్‌లోని ఆయన నివాసం వద్ద మాజీమంత్రి సి.రామచంద్రారెడ్డి జాతీయజెండా ఎగురవేశారు. పార్టీ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు నరేశ్‌జాధవ్, మాజీ మార్కెట్ అధ్యక్షుడు యాసం నర్సింగ్‌రావు, మాజీ పురపాలక అధ్యక్షుడు దిగాంబర్‌రావు పాటిల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు. మరోచోట విద్యానగర్ కాలనీలో తన స్వగృహం వద్ద కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గండ్రత్ సుజాత జాతీయ జెండా ఆవిష్కరించారు.

సీపీఐ ఆధ్వర్యంలో..

భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో స్థానిక భుక్తాపూర్‌లోని పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు ముడుపు నళినిరెడ్డి, ఎస్.అరుణ్‌కుమార్, జి.రాజు, కుంటాల రాములు, ఎస్.కె.పాషా, సిర్ర దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో..

ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో బొక్కలగూడలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ కన్వీనర్ ఫారుక్‌అహ్మద్ జాతీయ జెండా ఎగురవేశారు. అంబేడ్కర్, గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఖయ్యూంరజా, అశోక్, షాన్‌వాజ్, అఫ్రోజ్, అబుజర్ తదితరులు పాల్గొన్నారు.

తెదేపా ఆధ్వర్యంలో..

తెదేపా ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా కన్వీనర్ సోయం బాపురావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అన్నపూర్ణ, రాజారెడ్డి, రాజేశ్వర్, రఫిక్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



పురపాలక కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న పుర అధ్యక్షురాలు రంగినేని మనీష



డీపీవోలో జెండా ఎగురవేస్తున్న ఎస్పీ శ్రీనివాస్



టీఎన్జీఓస్ కార్యాలయంలో జెండా ఎగురవేసి వందనం సమర్పిస్తున్న నేతలు



పార్టీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న తెదేపా జిల్లా కన్వీనర్ సోయం బాపురావు



అంబేడ్కర్ కూడలి వద్ద జాతీయ జెండా ఎగురవేస్తున్న భాజపా జిల్లా అధ్యక్షుడు పాయల శంకర్



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత



సీపీఐ కార్యాలయంలో మువ్వన్నెల జెండా ఎగురవేసి వందనం సమర్పిస్తున్న నాయకులు



జాతీయ జెండా ఆవిష్కరించి వందనం సమర్పిస్తున్న ఎంఐఎం నాయకులు

ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన

ఆదిలాబాద్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీసు కవాతు మైదానంలో నిర్వహించిన వివిధ శాఖలకు చెందిన శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. అభివృద్ధి, సంక్షేమాలు, పథకాల ప్రచార ధ్యేయంగా శకటాలు ముందుకు సాగాయి. ఉపాధి హామీ కూలీలకు ఆసరాగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ శకటం ముందుకు కదిలింది. ఇంటింట తాగు నీరు, ఇల్లాలి కష్టాలు తీరు నినాదంతో జిల్లా గ్రామీణ తాగు నీటి సరఫరా, సేంద్రియ ఎరువుల వాడకంతో రైతులకు లాభదాయకం, వర్షపునీరు అదాతో వ్యవసాయశాఖ రైతుపథం శకటాలు ప్రజలకు ఆలోచింపజేశాయి. ఓటు విలువ తెలుపుతూ ముందుకు ఎన్నికల సంఘం శకటం బాధ్యతను తెలిపింది. సమృద్ధిగా వర్షాలు కురవాలంటే మొక్కలు పెంచాలి, చెట్లను రక్షించాలంటూ తెలంగాణకు హరితహారం పథకం అమలు తీరు వివరిస్తూ అటవీశాఖ, గొర్రెల అభివృద్ధి పథకంతో పశు సంవర్ధక శాఖ, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఆంగ్లం బోధన, అందరు ఎదగాలి.. అందరూ చదవాలి నినాదంతో విద్యాశాఖ శకటాలు ముందుకు కదిలాయి. స్వయం ఉపాధి కింద కుట్టుమిషన్, ఫొటోగ్రఫీలలో అవకాశాలు వివరిస్తూ జిల్లా షెడ్యూలు కులాల సేవా సహకార సంస్థ, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే గుస్సాడీల నృత్యంతో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే సుఖప్రసవాలు కావాలని మాతాశిశువుల సంరక్షణకు కేసీఆర్ కిట్లు పథకం తెలుపుతూ వైద్య ఆరోగ్యశాఖ, పట్టణంలో ఎల్‌ఈడీ వెలుగులు, మొక్కల పెంపకం, సుందరీకరణ కోసం పాటుపడుతున్న పురపాలక శకటాలు ముందుకు సాగాయి.

కూరగాయల ధరలు

నిన్నటి ధరలు ఒక కిలో రూపాయల్లో టమాట 60, వంకాయలు 60, బీరకాయలు 60, బెండకాయలు 60, దొండకాయలు 40, కాకరకాయలు 50, చిక్కుడుకాయ 60, గోరుచిక్కుడు 40, సోరకాయ 30, సిమ్లామిర్చి 60, ఆకుగోబి 30, పువ్వుగోబి 60, పచ్చిమిరపకాయలు 60, అలిచింతకాయ 40, దోసకాయ 30, క్యారెట్స్ 80, ఉల్లిగడ్డలు 30, వెల్లుల్లి 60, ఆలుగడ్డలు 20.

ఆదిలాబాద్

వ్యవసాయ కార్యాలయంలో హరితహారం

జైనథ్, న్యూస్‌టుడే: జైనథ్ మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాయంలో మంగళవారం ఏఈఓలు మొక్కలు నాటారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా వ్యసాయ విస్తీర్ణాధికారులు తౌసిఫ్, సాయికృష్ణ కలిసి కార్యాలయం చుట్టూ 15 మొక్కలు వరకు నాటారు. ఇప్పటివరకు 30 మొక్కలు నాటామని వ్యవసాయ కార్యాలయాన్ని నందనవనం చేస్తామని వారు పేర్కొన్నారు.

త్రివర్ణ పతాక రెపరెపలు


జైనథ్ తహసీల్దార్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న అధికారులు, నాయకులు


జాతీయ నాయకుల వేషధారణలో గిమ్మ విద్యార్థులు


బీసీ సంఘ భవనంలో..


ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ వర్కర్స్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో..


బేల ఎంపీడీఓ కార్యాలయంలో..


పతాకాన్ని ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్ఓ తొడసం చందు


రిమ్స్‌లో జాతీయ పతాకానికి వందనం చేస్తున్న సంచాలకుడు కె.అశోక్, తదితరులు


ఫ్రెండ్స్ యువజన సంఘం కార్యాలయంలో జోగు ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రేమేందర్ పతాకావిష్కరణ


బేల ఉన్నత పాఠశాలలో నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంతోపాటు నియోజకవర్గంలోని మండలాల్లో ఘనంగా నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొని జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు. అందరూ ఐక్యంగా ఉండి దేశాభివృద్ధికి పాటుపడుతూ స్వాతంత్ర్య ఫలాలను అందిపుచ్చుకోవాలని నాయకులు సూచించారు.


బాలసదనంలో పతాకావిష్కరణ అనంతరం వందనసమర్పణ చేస్తున్న ఐసీడీఎస్ ఆర్గనైజర్ కస్తాల ప్రేమల, సిబ్బంది


ఉర్దూఘర్‌లో..


త్రివర్ణ పతాకన్ని ఎగురవేస్తున్న జిల్లావైద్యారోగ్య ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణ, తదితరులు


మండల పరిషత్తు కార్యాలయంలో జెండా ఎగుర వేస్తున్న ఎంపీపీ నైతం లక్ష్మి


మావల తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ ఎం.భోజన్న


సుందరయ్యనగర్‌లో...



విద్యార్థులకు బ్యాడ్జీలు పెడుతున్న జిల్లా జైలు పర్యవేక్షకుడు మల్లారెడ్డి



కేంద్రీయ విద్యాలయంలో నృత్యాలు చేస్తున్న విద్యార్థులు


జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న ఎస్టీయూ నేతలు


ఐసీడీఎస్ కార్యాలయంలో త్రివర్ణ పతాకం ఎగురేస్తున్న పీడీ ఉమాదేవి

ఈనాడు దినపత్రిక మరియు తెలుగువెలుగు, బాలభారతం, అన్నదాత మాస పత్రికలు కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
80087 09837
ప్రతిరోజు ఉదయం 10గం॥ నుండి సాయంత్రం 6 గం॥ వరకు
ఈనాడు టోల్‌ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి
1800-425-8888
ప్రతిరోజు ఉదయం 9 గం. నుండి సాయంత్రం 5.30 గం. వరకు

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

ఆదిలాబాద్

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

బేల, న్యూస్‌టుడే: తట్టు, రుటెల్లా వ్యాధుల నివారణ పై ఇటీవల బేల ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వ్యాసరచన, ఉపన్యాస, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విజేతగా నిలిచిన విద్యార్థులకు మంగళవారం గ్రంథాలయ ఛైర్మన్ రావుత్‌మనోహార్, ఎంపీపీ రఘుకుల్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.



స్వాతంత్ర్య సమరయోధుడు రాంకిష్టును సన్మానిస్తున్న తహసీల్దార్, ప్రజాప్రతినిధులు

స్వాతంత్ర్య సమరయోధుడికి సన్మానం

జైనథ్, న్యూస్‌టుడే: జైనథ్ మండల కేంద్రానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు నారకట్ల రాంకిష్టు (92)ను తహసీల్దార్ బొల్లెం ప్రభాకర్, ప్రజాప్రతినిధులు కలిసి మంగళవారం ఆయన స్వగృహంలో సన్మానించారు. నిజాం కాలంలో రజాకారులకు వ్యతిరేకంగా రాంకిష్టు పోరాడారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అధికారులు, నాయకులు ఆయనకు పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్ఐలు సుదర్శన్, శ్రీవాణి, ఆలయ కమిటీ ఛైర్మన్ లింగారెడ్డి, ఏఎంసీ మాజీ ఛైర్మన్ చంద్రయ్య, తెరాస మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు నూకల లస్మన్నయాదవ్, నాయకులు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, దిలీప్, నారకట్ల ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.



సోగల సుదర్శన్‌ను సన్మానిస్తున్న సర్పంచి కట్ట లక్ష్మి దంపతులు

ఉత్తమ సేవలు అందించినందుకు సన్మానం

జైనథ్, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు జైనథ్ మండలం లక్ష్మీపూర్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు సోగల సుదర్శన్‌ను గ్రామస్థుల ఆధ్వర్యంలో సన్మానించారు. సర్పంచి సర్పంచి కట్ట లక్ష్మి దంపతులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో భాగంగా ఆయనకు గ్రామ పంచాయతీ తరపున ఉత్తమ ఉపాధ్యాయుడిగా ప్రశంసాపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ ఛైర్మన్ బంగారి తిరుపతి, వైస్ ఛైర్మన్ కొర్రి లక్ష్మి విఠల్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, వీడీసీ ఛైర్మన్ దాసరి నారాయణ, వైస్ ఛైర్మన్ బద్దం రవీందర్ రెడ్డి, నాయకులు సూరం సురేష్, లింగన్న, గణపతి, గౌతం భగత్, భీంరావ్, ఉషోదయ, పంచశీల యువజన సంఘం సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రక్తహీనతను అధిగమించడంపై ప్రసారం

శాంతినగర్, న్యూస్‌టుడే: ఆకాశవాణి ఆదిలాబాద్ కేంద్రం ద్వారా బుధవారం రక్తహీనతను అధిగమించడాన్ని సూచిస్తూ కార్యక్రమం ప్రసారం చేస్తున్నట్లు కేంద్ర సహాయ సంచాలకుడు సుమనస్పతిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అంబటాళ్ల సంగతులలో భాగంగా ఉదయం 7.15 గంటలకు కార్యక్రమం ప్రసారమవుతుందన్నారు. ఆయుర్వేద వైద్యుడు జక్కుల నరేందర్ వివరిస్తారన్నారు.

వేరుశనగలో మెలకువలపై ప్రసారం

కిసాన్‌వాణి కార్యక్రమంలో భాగంగా రాత్రి 7.15 నుంచి 7.45 వరకు వేరుశనగ కోత, నిల్వలో మెలకువలపై ఆదిలాబాద్ కృషి విజ్ఞానకేంద్రం విషయనిపుణుడు పోశాద్రి వివరిస్తారన్నారు. గొర్రె పిల్లల సంరక్షణలో రైతులకు సూచనలు వివరిస్తూ ఆదిలాబాద్ పశు సంవర్ధకశాఖ సహాయ వైద్యుడు సురేష్‌తో ముచ్చటిస్తూ కార్యక్రమం ప్రసారమవుతుందన్నారు.

ఘనంగా జన్మాష్టమి వేడుకలు

ఆదిలాబాద్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: కృష్ణుడి జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో మంగళవారం జన్మాష్టమి సంబురాలు ఘనంగా జరుపుకొన్నారు. శ్రీరామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో విద్యానగర్ కాలనీలోని దాసాంజనేయ ఆలయ ప్రాంగణంలో ఉట్టి కొట్టే కార్యక్రమంలో చిన్ని కృష్ణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రాధాకృష్ణులు చేసిన సాంస్కృతిక నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో సమితి అధ్యక్ష, కార్యదర్శులు ఆరే భూమన్న, కోరెడ్డి లేనిన్, ప్రతినిధి ప్రఫుల్ వజే, తదితరులు పాల్గొన్నారు.



చిన్ని రాధాకృష్ణుల నృత్య ప్రదర్శన

జైనథ్: జైనథ్ మండలంలోని తరోడ(బి), దీపాయిగూడ గ్రామాల్లో మంగళవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సుందర సత్సంగం, యువజన సంఘం సభ్యుల ఆధ్వర్యంలో మురళీకృష్ణ, రాం మందిరం ఆలయాల్లో భజన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు కోలాటమాడుతూ నృత్యాలు చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. గ్రామస్థులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. తరోడ సర్పంచి బోయర్ అరవింద్, ఉప సర్పంచి బాపూరావ్, యువజన సంఘం అధ్యక్షుడు దీపక్, ఉపాధ్యక్షులు దాసరి సంతోష్, సభ్యులు విజయ్, అమోల్, వెంకన్న, అమర్, మహిపాల్, దీపాయిగూడ సర్పంచి దుర్ల చిన్నక్క నడ్పన్న, ఉప సర్పంచి కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మశాల(బి)లో సీసీ కెమెరాల ఏర్పాటు

బేల, న్యూస్‌టుడే: మండలంలో మశాల(బి)లో గ్రామస్థులంత కలిసి రక్షణ కోసం నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. తలాకొంత విరాళం సేకరించి సీసీ కెమెరాలను కొనుగోలు చేశారు. ఇలా రూ.3.5 లక్షలతో 23 కెమెరాలను ప్రధాన కూడళ్లలో వీటిని ఏర్పాటు చేసుకున్నారు. మంగళవారం వీటిని ఎస్సై కోలనరేష్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రక్షణ, భద్రత కోసం గ్రామస్థులంత కలిసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో గ్రంథాల సంస్థ ఛైర్మన్ రావుత్‌మనోహార్, గ్రామస్థులు బండిసుదర్శన్, గంభీర్ బూబన్, ఊశన్, కిషన్‌పటేల్, రమేష్‌పటేల్, గంగారెడ్డి, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎస్సై కోలనరేష్, గ్రంథాలయ సంస్థ జిల్లా ఛైర్మన్ మనోహార్

మొరాయించిన గరుడ బస్సు

ఆదిలాబాద్ పట్టణం, న్యూస్‌టుడే: ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ ఇతర బస్సులు ఏడు గంటల్లో చేరుతుండగా కొత్తగా కేవలం 4.30 గంటల్లో చేరేలా రూ.637 అత్యధిక టిక్కెట్టు ధరతో గరుడ బస్సు ప్రవేశపెట్టినా అది తరచూ మొరాయిస్తోంది. తాజాగా మంగళవారం ప్రయాణికులకు చేదు అనుభవాన్ని మిగిల్చింది. మధ్యాహ్నం 1.30 గంటలకు ఆదిలాబాద్ నుంచి బయలుదేరిన బస్సు సాయంత్రం 6 గంటలకు రాజధానికి చేరుకోవాల్సి ఉండగా టైర్ల సామర్థ్యం దెబ్బతినడంతో ఆర్మూర్ సమీపంలో జాతీయ రహదారిపై బస్సు చెడిపోయింది. దీంతో ప్రయాణికులు గంటపాటు అక్కడే వేచి ఉండాల్సి వచ్చింది. తీరా టైరు మార్చి కొన్నికిలోమీటర్లు బస్సు వెళ్లినా జక్రాన్‌పల్లి అనే గ్రామం వద్ద మళ్లీ బస్సు మొరాయించింది. బస్సు షాకప్‌లు చెడిపోవడంతో బస్సును ఆపివేశారు. చేసేదేమీలేక ఉన్న ప్రయాణికులను మధ్యలోనే దించి ఆదిలాబాద్ నుంచి వచ్చే ఇతర బస్సులను ఆపుతూ కొందరు చెప్పున ఎక్కించాల్సి వచ్చింది. సాధారణంగా చీకటిపడకముందే వెళ్లే మహిళా ప్రయాణికులు ఇందులో ఎక్కువగా ప్రయాణిస్తుంటారు. మంగళవారం బస్సు మొరాయించిన విషయం తెలిసిన ఆదిలాబాద్‌లోని వారి సంబంధీకులు సాయంత్రం నుంచి రాత్రంతా తమ ఆప్తులు గమ్యం చేరుకున్నారా లేదా అనే విషయంపై క్షణం క్షణం ఆందోళనగా ఆరాతీయాల్సి వచ్చింది.

శిశుగృహకు అలమారా అందజేత

ఎదులాపురం, న్యూస్‌టుడే: గత నాలుగేళ్లుగా కొనసాగిస్తున్న సంప్రదాయం ప్రకారం ఆదిలాబాద్ రైల్వేశాఖ ఇంజినీరింగ్ సిబ్బంది ఈ ఏడాది కూడా విద్యానగర్‌లోని శిశుగృహ చిన్నారులకు రూ.20 వేల విలువైన పరికరాలను అందజేసి ఉదారత చాటుకున్నారు. ప్రతి ఏడాది స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వీరు శిశుగృహకు ఇలా అవసరమైన వస్తువులను అందజేస్తున్నారు. మంగళవారం అలమారా, నీటిని వేడి చేసుకోవడానికి వాటర్‌హీటర్, పుస్తకాలు, పాలడబ్బాలు, పళ్లు, తినుబండారాలను అందజేశారు. ఈ కార్యక్రమం ఆ శాఖ ఉద్యోగి సునీల్ ఆధ్వర్యంలో జరగగా, అధికారులు నితీష్(ఎఎస్ఎం), లోడెల్లి రాజుమహేష్, త్రికేష్‌రాజుపాల్గొన్నారు.



శిశుగృహ విద్యార్థులకు అలమారా, ఇతర వస్తువులు అందజేస్తున్న రైల్వే ఇంజనీరింగ్ సిబ్బంది

'తెరాస నాయకుడిపై పీడీ యాక్టు కేసు పెట్టాలి'

శాంతినగర్, న్యూస్‌టుడే: ప్రజల ఓట్లతో మావల సర్పంచిగా ఎన్నికై అధికారదాహంతో భూకబ్జాలకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బంది పెడుతున్న తెరాస నాయకుడిపై పీడీ యాక్టు పెట్టాలని భాజపా మావల మండల అధ్యక్షుడు చందాల రాజన్న డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని శాంతినగర్‌లో భాజపా నాయకుడి నివాస గృహంలో విలేకరులతో మాట్లాడారు. రేషన్ డీలర్‌గా పనిచేస్తున్న భాజపా నాయకుడిపై పీడీ యాక్టు పెట్టాలనడం సరికాదన్నారు. సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి ఎంబటి సతీష్, నాయకులు సుభాష్, ముకుంద్, దాసరిసతీష్, గటిక క్రాంతికుమార్, ముస్లే విజయ్, తదితరులు పాల్గొన్నారు.

షష్టిపూర్తి శుభాకాంక్షలు



మీ బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు
షష్టిపూర్తి
సందర్భంగా ఈనాడు దినపత్రికలో శుభాకాంక్షలు తెలియజేయాలనుకుంటున్నారా?
తక్కువ ధరలో ప్రకటనల కోసం
ఈనాడు ఏజెంట్‌ను
సంప్రదించండి లేదా వివరాల కోసం
ఈ నెంబర్‌కి ఫోన్ చేయండి
Cell:80082 78931

గిమ్మ తపాలా కార్యాలయంలో ఎగరని జెండా

జైనథ్, న్యూస్‌టుడే: ఊరూ వాడా అంతా మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జరుపుకొన్నారు. జైనథ్ మండలం గిమ్మ తపాల కార్యాయం తెరచుకోక జెండా ఎగరలేదు. దీంతో గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. ప్రతి ఏటా స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాల్లో కార్యాయంలో జెండా పండగను నిర్వహించే వారని మంగళవారం తపాలా శాఖ అధికారులు జెండా పండగను నిర్వహించ లేదని అక్కడికి చేరుకున్న గ్రామస్థులు పేర్కొన్నారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేశారు.



అన్నదానం చేస్తున్న సంఘాల నాయకులు

రిమ్స్‌లో అన్నదానం

ఎదులాపురం, న్యూస్‌టుడే: రిమ్స్‌లోని నిత్యాన్నదానం కేంద్రంలో నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు మంగళవారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఏటా ఆనవాయితీగా వారు స్వాతంత్ర్య దినోత్సం రోజు అన్నదానం చేస్తుంటారు. మంగళవారం నాటి కార్యక్రమంలో గజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్యాంనాయక్, కార్యదర్శి రాజెందర్ దేశ్‌పాండె, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన సలహదారుడు కె.గంగాధర్, జిల్లా అధ్యక్షుడు బి.నర్సిములు, నాయకులు కీర్తిపాల్, సుమిత్ర, పులిబాయి, నామాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డ్ గ్రహీతలకు శుభాకాంక్షలు



Dr. C. సాధన మనోహర్ గారు ఉపవైద్యాధికారి Adilabad.

Dr. K. మనోహర్ గారు M.B.B.S., D.A., (RIMS) Adilabad.

71వ స్వాతంత్ర్య పర్వదినాన గౌ॥శ్రీ జోగు రామన్న జిల్లా కలెక్టర్ బుద్ద ప్రకాష్ ఎం. జ్యోతి మరియు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల చేతుల మీదుగా ఉత్తమ సేవలందించిన డా॥ సి. సాధన మనోహర్ గారికి మరియు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఉత్తమ మత్తుమందు సేవలందిన డా॥కె. మనోహర్ గారికి ఇవే మా హార్ధిక శుభాకాంక్షలు... అభినందనలతో...

బి. అనిల్ కుమార్

ఉత్తమ అవార్డు గ్రహీతకు శుభాకాంక్షలు



Dr. M. ఏకవీర
కూచిపూడి & భరత నాట్యం నృత్య కళాకారిని
అభినందనలతో...

కొడుకు- కూతురు:
శ్రీహర్, సిరిచందన

71వ స్వాతంత్ర్య పర్వదినాన గౌ॥శ్రీ జోగు రామన్న, జిల్లా కలెక్టర్ బుద్ద ప్రకాష్ ఎం. జ్యోతి మరియు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల చేతుల మీదుగా ఉత్తమ శాస్త్రీయ నృత్యకళాకారినిగా అవార్డు అందుకున్న మా Dr. M. ఏకవీర గారికివే మా హార్ధిక శుభాకాంక్షలు...

మీ శిష్యులు & బంధుమిత్రులు
నృత్యమాల నాట్య అకాడమీ
గోపాలకృష్ణ మఠం, ఆదిలాబాద్.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

EENADU CLASSIFIEDS

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS



చి॥ తాడిశెట్టి యువన్
గ్రా॥ చంద్రవెల్లి, మం॥ బెల్లంపల్లి
మా ముద్దుల యువన్ కి రెండవ జన్మదిన శుభాకాంక్షలతో...
అమ్మ-నాన్న: అరుణ-రవీందర్
అన్నయ్య: త్రినేత్ర
మరియు కుటుంబసభ్యులు

BUSINESS SERVICES

BUSINESS OFFER

థర్మాకోల్ & పేపర్ ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. సై్క ఇంజినీరింగ్ కం॥, ఉప్పల్, HYD. ✆ 81063 70234.

పేపర్‌ప్లేట్స్ బిజినెస్ ద్వారా నెలకు మంచి ఆదాయాన్ని సంపాదించుకోండి. మీ పూర్తి అడ్రస్ మాకు SMS చేయండి ఓంశక్తి ఎంటర్ ప్రైజెస్: @ 9711069965, 9643727150.

COMPUTER EDUCATION

Limra Inforsys Computer Education 50% Off Tally GST, PGDCA, DTP, Multimedia, C,C++, Etc., Netaji Chowk, ADB. ✆: 9533850123.

HEALTH CARE

+ నేడే డాక్టర్ విజిట్ +
షుగర్ స్పెషలిస్ట్
డా॥ బి. సురేందర్‌రెడ్డి
M.B.B.S., MCCP DIP Diabetology
C.R.T.T (USA) CIVIL Assistant Surgeon
Cell No: 9399916961
ప్రతి నెల మొదటి & మూడవ బుధవారము రోజున ఉ॥ 10 గం॥ నుండి రాత్రి 7 గం॥ వరకు
న్యూలక్ష్మీ మెడికల్ స్టోర్స్
SBI ఎదురుగా, నిర్మల్,
Cell: 9849441221
Sreeja Ads - 9849477808

JOBS

Job Supported Medical Coding & CPC Training for Bachelor & PG (Pharmacy, Nursing, Micro Biology, MLT) & BPT by Experts @ Joshi Medicode, Nr. Petrol Pump, HNK. 9032695333.

శ్రీ సంధ్యా రెస్టారెంట్ & బార్ మంచిర్యాలలో పనిచేయుటకు లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ఫోటోషాపులో అనుభవం కల్గిన వారికి ప్రాధాన్యత మరియు సూపర్‌వైజర్లు కావలెను. 98662 88844.

ఫీజులేదు Hyd లో ప్రముఖ MNC కంపెనీలకై హెల్పర్స్, ప్యాకింగ్‌బాయ్స్, సూ॥వైజర్స్ కా॥ జీ: 13-18 వేలు రూం + భోజనం ఫ్రీ. ESI + PF చదువు లేకున్నా జాబ్, ✆ 7330250599.

మంచిర్యాలలోని శ్రీ వెంకటేశ్వర ఎంటర్‌ప్రైజెస్‌లో పని చేయుటకు యువతి/యువకులు కావలెను. సంప్ర: 98491 41430.

జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో గల విజ్‌డమ్ హైస్కూల్‌లో పని చేయుటకు Male & Female Wardens మరియు High School Telugu టీచర్ కావలెను. సంప్రదించండి. 08725-235561, 94405 25432.

Hydలోని ప్రముఖ లి॥కం॥లకై హెల్పర్స్, ప్యాకర్స్, క్యాటరింగ్ బాయ్స్ అర్జెంటుగా కా॥ జీ: 13-18 వేలు. రూం+మీల్స్ ఫ్రీ. చదువు లేకున్నా జాబ్ సంప్ర: 9515871636

నూతన ఆర్యవైశ్య సత్రం, బాసర్ నందు పనిచేయుటకు ఆఫీస్ స్టాఫ్ & రూంబాయ్ కావలెను. అర్హత: 10th - Degree, Cont: 9849059327.

MSWIPE టెక్నాలజీ Pvt. Ltd. జీతం 8 to 15 వేలు. స్వైపింగ్ మిషన్స్ సేల్స్ చేయుటకు Executives కావలెను. 7306518841.

మీజిల్లాలోని కంపెనీలలో పనిచేయుటకు హెల్పర్స్, సూపర్‌వైజర్స్, అసిస్టెంట్స్, మేనేజర్స్ కావలెను. జీతం: 13 నుండి 16 వేలు+ బోనస్ 2 వేలు & రూము+ భోజనం ఫ్రీ. సెల్: 8886418433.

మనజిల్లాలోని లిమిటెడ్ కంపెనీలకు సూపర్‌వైజర్స్, హెల్పర్స్ I.T.I. వారు కావలెను. జీతం: 16 వేలు O.T. కలదు. రూము+ భోజనం ఫ్రీ. సంప్రదించండి. సెల్: 9618961130.

MARKETING / SALES

ఆదిలాబాద్ & పరిసర ప్రాంతాలలో సిగరెట్ సేల్స్‌మెన్‌గా పనిచేయుటకు ఉత్సహవంతులు కావలెను. కనీస జీతం నెలకు 10,000/-. ★ ఆ పైన సంపాదన సంప్ర. డబ్లు. డి. ✆: 9949455550, సూపర్‌వైజర్: 9849885118.

TOURS & TRAVELS

Singapore & Malaysia @ 49,999/- Dubai & Abudabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd., ✆ 97016 95555.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book Your 5 Lines Classified Advertisement for
B & W Rs. 175/- Only
Colour Rs. 205/- Only
GST 5% Applicable in Classifieds on any day
For further details Contact:
Adilabad:
99590 97634
99496 14363
80084 99968
80085 13430

అంబరాన్నంటిన సాంస్కృతిక సంబరాలు

ఆదిలాబాద్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ సంబురాలు అంబరాన్నంటాయి.. ఊరువాడలో త్రివర్ణ పతాకం రెపరెపలాడాయి. ఆదిలాబాద్‌లోని పోలీసు కవాతు మైదానంలో మంత్రి జోగురామన్న జాతీయ పతాకావిష్కరణ చేశారు. పాలనాధికారి బుద్ధప్రకాష్ ఎం. జ్యోతి, పోలీసు ఉన్నతాధికారి శ్రీనివాస్ ప్రత్యేక వాహనంలో పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. వీరితో పాటు జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక, జిల్లాపరిషత్ అధ్యక్షురాలు శోభారాణి, జేసీ కృష్ణారెడ్డి, ఎంపీ నగేష్‌తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు తిలకించారు.



విద్యార్థుల సాంస్కృతిక నృత్య ప్రదర్శన



పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి జోగు రామన్న





వేడుకలను తిలకిస్తున్న చిన్నారులు, ప్రేక్షకులు





వేడుకలను తిలకిస్తున్న పాలనాధికారి బుద్ధప్రకాష్ ఎం.జ్యోతి సతీమణి, పిల్లలు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనీషా



గిరిజన సంప్రదాయ కొమ్ముబూర మోగిస్తున్న గిరిజనుడు



విద్యార్థుల ప్రదర్శన

ఆకట్టుకున్న స్టాళ్లు

ప్రారంభించిన మంత్రి జోగు రామన్న

శాంతినగర్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని పోలీసు కవాతు మైదానంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని వివిధశాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లు ఆకట్టుకున్నాయి. వీటిని మంత్రి జోగు రామన్న ప్రారంభించారు. ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ పథకాలను స్టాళ్లలో ప్రదర్శనలో ఉంచారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, స్త్రీశిశు సంక్షేమ శాఖ, నీటిపారుదలశాఖ, వైద్య ఆరోగ్యశాఖ, బీసీ, ఎస్సీ కార్పొరేషన్, పురపాలకశాఖ, నీటియాజమాన్యసంస్థ ఇలా పలుశాఖలకు సంబంధించిన స్టాళ్లను ఏర్పాటు చేశారు. వీటిని మంత్రితో పాటు జడ్పీ ఛైర్మన్ వి. శోభారాణి, ఎమ్మెల్యే రాఠోడ్‌బాపురావు, జిల్లా పాలనాధికారి బుద్ధప్రకాష్ ఎం. జ్యోతి, జిల్లా సంయుక్త పాలనాధికారి కృష్ణారెడ్డి, జిల్లా పోలీసు ఉన్నతాధికారి శ్రీనివాస్ సందర్శించి పరిశీలించారు.



స్టాళ్ల ప్రదర్శనను తిలకించేందుకు వచ్చిన అధికారులు, ప్రముఖులు

లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీ

స్టాళ్ల పరిశీలనలో భాగంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూ. 60. 80 లక్షల విలువైన వాహనాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. ఒక్కోటి రూ. 10 లక్షల విలువై ఐదు ట్యాక్సీ కార్లు, రూ. 18 లక్షల విలువైన ట్రాక్టర్లను మంత్రి చేతులమీదుగా అందజేశారు. దళితబస్తీ పథకం కింద మంజూరైన అర్హులైన లబ్ధిదారులకు భూమి పత్రాలను అందజేశారు. ఆదిలాబాద్ మండలం రామాయి, జైనథ్ మండలం కంఠ, బేల మండలం అవాల్‌పూర్, తలమడుగు మండలం దేవాపూర్, గుడిహత్నూర్ మండలం కొల్హారి, వైజాపూర్, ఇచ్చోడ మండలం ముఖ్రా, గుబ్బ, భీంపూర్ మండలాలకు చెందిన అందర్‌బంద్ గ్రామాలకు చెందిన లబ్ధిదారులు ఉన్నారు. 77 మంది లబ్ధిదారులకు రూ. 9. 25 కోట్ల విలువైన 212. 09 ఎకరాల భూమిని పంపిణీ చేశారు.

మహిళా సంక్షేమానికి పాటుపడుతున్నాం

✦ మంత్రి జోగు రామన్న
✦ మహిళా సంక్షేమ సొసైటీ కార్యాలయ ప్రారంభం

శాంతినగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వం మహిళల సంక్షేమాన్ని కాంక్షించి అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందని మంత్రి జోగు రామన్న అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గజిటెడ్ నెం. 1 పాఠశాల ప్రాంతలో ఏర్పాటుచసిన మహిళా సంక్షేమ సొసైటీ కార్యాలయాన్ని ప్రారంభించారు. రాజ్యాంగ నిర్మాత, మొదటగా అంబేడ్కర్, సావిత్రిబాయిపూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఒంటరిమహిళల కోసం రూ. 1000 పింఛన్ అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే చెందుతుందన్నారు. మహిళ గర్భవతి అయినప్పటి నుంచి డెలివరీ అయ్యేవరకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా వారికి కేసీఆర్ కిట్‌ను అందించి తల్లితో పాటు బిడ్డను సంరక్షించటం జరుగుతుందన్నారు. ప్రతి మహిళా గ్రూపులకు రుణాలను అందించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ ఆర్గనైజర్ కస్తాల ప్రేమల, మున్సిపల్ ఛైర్‌పర్సన్ రంగినేని మనీష, మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఆరె రాజన్న, తెరాస రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణగౌడ్, సొసైటీ అధ్యక్షురాలు శోభ, తెరాస నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

సారా విక్రయిస్తున్న ఇద్దరికి రిమాండ్

ఉట్నూరు గ్రామీణం, న్యూస్‌టుడే: గాదిగూడా మండలంలోని మేడిగూడా, కొలాంబుద్ధిగూడాలలో నాటుసారా తయారీ స్థావరాలు, సారాను విక్రయిస్తున్న ప్రాంతాలపై ఉట్నూరు అబ్కారీ శాఖాధికారులు ఎస్సై వెంకటేష్ వైద్య, రఘు, గాదిగూడా ఎస్సై శేఖర్‌ల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి అకస్మికంగా దాడులు నిర్వహించారు. మేడిగూడా, కొలాంబుద్ధిగూడాలలో నాటుసారాను విక్రయిస్తున్న సుధాం వద్ద మూడు లీటర్లు, కాంబ్లె సుధాకర్ వద్ద ఏడు లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు అబ్కారీ శాఖాధికారులు తెలిపారు. ఈ దాడుల్లో అబ్కారిశాఖ సిబ్బంది పోలీసులు పాల్గొన్నారు.

జ్వరంతో గిరిజన చిన్నారి మృతి

ఉట్నూరు గ్రామీణం, న్యూస్‌టుడే : ఉట్నూరు మండలంలోని వంకతుమ్మకు చెందిన చిన్నారి లక్ష్మీ(7) జ్వరంతో సోమవారం రాత్రి తుమ్మగూడాలో మృతి చెందింది. వంకతుమ్మకు చెందిన మృతురాలు లక్ష్మీ గత మూడు రోజుల క్రితం ఇంద్రవెల్లి మండలంలోని తుమ్మగూడాకు వెళ్లింది. అక్కడ జ్వరం తీవ్రమై మృతి చెందిందని మృతురాలి తండ్రి సూర్యభాణు , బంధువులు రోధిస్తూ తెలిపారు.

ప్రగతి బాటలో పయనం..

(మొదటిపేజీ తరువాయి) దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని మంత్రి జోగురామన్న తెలిపారు. రాష్ట్రప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ పథకం పనులు పూర్తయ్యాయని.. ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాలకు మారుమూల ప్రాంతాల్లోని ఇంటింటికి తాగునీటి సౌకర్యం కల్పించేందుకు పనులు కొనసాగుతున్నాయని, 13 ఉపరితల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు, ఆరు భూతల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు, 40 అంతర్గత సంపుల పనుల్లో 22 పనులు పూర్తయినట్లు వివరించారు. అందుకోసం 923 కి.మీ.ల పైపులైను వేశామన్నారు.

చెరువుల పునరుద్ధరణ..

జిల్లాలో మిషన్ కాకతీయ మొదటి, రెండు దశల కింద రూ.87కోట్లతో 173 చెరువుల పునరుద్ధరణ ద్వారా 33వేల ఎకరాలకు నీళ్లివ్వడానికి పనులు చేపట్టామన్నారు. మూడో దశలో 63 చెరువులకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, ఇందులో 22 కొత్త చెరువులకు ప్రభుత్వం రూ.28 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. రూ.858 లక్షలతో ఆదిలాబాద్‌లోని ఖానాపూర్ చెరువు, ఉట్నూరులోని గోపయ్య చెరువును మినీ ట్యాంకు బండ్ పనులు చేపట్టామన్నారు. జైకా పథకం కింద 18చెరువు పనులకు రూ.50కోట్లు ఖర్చుచేసినట్లు వివరించారు. ఇప్పటికే 16చెరువుల పనులు పూర్తయ్యాయని.. వీటి ద్వారా 27వేల ఎకరాల ఆయకట్టుకు నీళ్లివ్వనున్నట్లు చెప్పారు. దిగువ పెన్‌గంగా ప్రాజెక్టుపై చనాకా-కొరాట పనులను రూ.1669 కోట్లతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్లు తెలిపారు.

- వ్యవసాయశాఖ ద్వారా ఈ ఆర్థికం సంవత్సరంలో ఇప్పటి వరకు 55వేల మంది రైతులకు రూ.572కోట్ల పంట రుణాలు బ్యాంకుల ద్వారా అందించామని మంత్రి తెలిపారు.
- తెలంగాణ బిడ్డకు వరంగా నిలిచిన కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకం కింద ఇప్పటివరకు 9,419 మందికి రూ.50కోట్లు పంపిణీ చేసినట్లు మంత్రి రామన్న తెలిపారు. ఈ పథకం అమలులో రాష్ట్రంలోనే ఆదిలాబాద్ మొదటి స్థానంలో నిలిచిందన్నారు.
- దళిత బస్తీ పథకం అమలుకు భూముల కొనుగోళ్లల్లో జిల్లానే రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిచిందని, ఇప్పటివరకు 617 భూమిలేని నిరుపేద దళిత వ్యవసాయ ఆధారిత కుటుంబాలకు 1657 ఎకరాల భూమిని రూ.67కోట్లతో కొనుగోలు చేసి దళిత మహిళ లబ్ధిదారులకు అందించినట్లు రామన్న పేర్కొన్నారు.
- తెలంగాణ హరితహారం పథకంలో భాగంగా 50లక్షల మొక్కలు నాటామని, 35 శాతం మొక్కలను జియో ట్యాగింగ్ చేసి రాష్ట్రంలో మూడవ స్థానంలో ఉన్నామని మంత్రి తెలిపారు.
- జిల్లాలో పలు అభివృద్ధి పథకాలు అమలు చేస్తూ వాటిని ప్రజలకు చేరే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి రామన్న తెలిపారు. గొల్ల, కుర్మలకు గొర్రెల అభివృద్ధి పథకం కింద మొదటి విడతలో 4323మంది లబ్ధిదారులకు రూ.54కోట్లతో మేలు జాతి గొర్రెలను పంపిణీ చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే వెయ్యి యూనిట్లకుపైగా లబ్ధిదారులు కోరుకున్న గొర్రెల పంపిణీ చేశామన్నారు.
- ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో 484 మంది లబ్ధిదారులకు రూ.29.42కోట్లతో బ్యాంకు లింకేజీ కింద ఉపాధి పథకాలు కేటాయించామన్నారు.
- ఆదిలాబాద్ పురపాలక పరిధిలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా రూ.4.50కోట్లతో 3,732 మరుగుదొడ్లు నిర్మించామని వివరించారు. అమృత్ పథకం కింద రూ.80కోట్లతో పనులు జరుగుతున్నాయన్నారు. జిల్లా కేంద్రంలో రూ.2కోట్లతో ఉద్యానవనాల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.
- జడ్పీ సాధారణ నిధుల నుంచి 129 పనులకు రూ.2.26కోట్లతో అంతర్గత రహదారులు, తాగునీటి వసతులు, కమ్యూనిటీ హాళ్లు, గ్రామపంచాయతీ భవనాల మరమ్మతులు, అంగన్వాడీ భవనాల నిర్మాణాలు చేపట్టామన్నారు.
- ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల ఎమ్మెల్యేల నివాసాలు, క్యాంపు కార్యాలయాల నిర్మాణానికి రూ.2కోట్లు మంజూరు కాగా పనులు జరుగుతున్నాయన్నారు.
- జిల్లాలో 567 యువజన సంఘాలకు 1,000 స్వయం ఉపాధి యూనిట్లను స్థాపించేందుకు ప్రతిపాదనలు పంపినట్లు మంత్రి చెప్పారు. జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని క్రీడా మైదానంలో రూ.17లక్షలతో అత్యాధునిక వ్యాయామ పరికరాలతో వ్యాయామశాలను ఏర్పాటు చేశామన్నారు. ఉదయం, రాత్రివేళల్లో నడక సాధకుల సౌకర్యార్థంగా రూ.9లక్షలతో సోలార్ దీపాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర క్రీడాపాఠశాలలో 72 మంది బాలబాలికలు విద్యనభ్యసిస్తున్నారని, వీరికి నాణ్యమైన శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. పథకాల విజయవంతానికి ప్రజల భాగస్వామ్యంతో ముందుకు వెళ్తామన్నారు. బంగారు తెలంగాణ సాధనకు జిల్లా అభివృద్ధికి ప్రతిఒక్కరు పునరంకితం కావాలని మంత్రి జోగురామన్న కోరారు.

M.Ed/ B.Ed/ D.Ed Seats
(Telugu/ Urdu/ English Medium)
Contact Immediately:
9959520547/ 9989626667/ 9177122151/ 9948887495

D.Ed & B.Ed Management Seats are available
★ DEE CET Qualified Students are eligible for take admission in management Quota-2017
★ B.Ed Qualified and Non Ed CET Students are eligible for take admission in Management Quota-2017
PANCHSHEEL INSTITUTE OF EDUCATION
NIRMAL, Cell: 9948808786, 9290609016

వ్యర్థం.. అవగాహన లేక అనర్థం!

(మొదటిపేజీ తరువాయి) పంచాయతీల్లో నిధులు లేవనే సాకుతో చాలా గ్రామాల్లో సక్రమంగా పారిశుద్ధ్య పనులు చేపట్టడం లేదు. నెలకోసారి చెత్తను శుభ్రం చేయించడం లాంటివి చేపడుతున్నారు. ప్రత్యేకించి డంపింగ్‌యార్డులు లేకపోవడంతో ఇంట్లోని చెత్తను సమీపంలోనే రహదార్లపైనే వేస్తున్నారు. ఇంటి పరిసరాల్లో చెత్తాచెదారం పోగుకావడంతో వివిధ రకాల వ్యాధులు ప్రబలి అనారోగ్యానికి గురవుతున్న సందర్భాలు ఉన్నాయి. పల్లెల్లో చెత్తను సేకరించేందుకు ప్రభుత్వం కిందటేడాది అన్ని పంచాయతీలకు చెత్త రిక్షాలను కేటాయించింది. కానీ ప్రత్యేకించి సిబ్బంది లేకపోవడంతో ప్రస్తుతం అవి మూలకు పడ్డాయి. ఏడాదిగా ఎవరూ పట్టించుకోకపోవడంతో చిలుముపట్టి వృథాగా ఉన్నాయి. ప్రస్తుతం పట్టణ ప్రాంతాల్లోనే ఇంటింటికి చెత్తను సేకరిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి పనులేవీ చేపట్టకపోవడం మూలంగా ప్రజల్లోనూ దీనిపై అవగాహన లేకుండాపోయింది. తాజాగా ప్రభుత్వం పట్టణాలతో పాటు పల్లెల్లో పారిశుద్ధ్యంపైనే ప్రత్యేక దృష్టిసారించింది. గ్రామీణ ప్రాంతాల్లోనూ ప్రత్యేకంగా డంపింగ్‌యార్డులు ఏర్పాటుచేసి ఇంటింటికి వెళ్లి తడి, పొడి చెత్తను సేకరించాలని ఆదేశాలు జారీ చేసింది. కానీ వీటి ఏర్పాటులో జాప్యం మూలంగా కదలిక రావడం లేదు.

జిల్లాలో గ్రామ పంచాయతీలు	243
ప్రస్తుతం దరఖాస్తులు చేసుకున్న గ్రామాలు	135
పనులు పూర్తయిన పంచాయతీలు	04

సర్పంచులే కీలకం

గ్రామాల్లో పారిశుద్ధ్య పనులకు సైతం ఉపాధి కూలీలను వినియోగించుకునే సౌకర్యాన్ని కల్పించింది. గ్రామాల్లో ప్రత్యేకంగా సిబ్బంది లేకపోవడంతో పారిశుద్ధ్యం పడకేసింది. ఏడాదిలో ఒకరోజు తప్పించి ఒక రోజు 180రోజుల పాటు ఇంటింటి చెత్తను సేకరించాల్సి ఉంటుంది. ఇందుకు గ్రామంలోని ఇద్దరు ఉపాధి కూలీలకు రోజూ రూ.194 చొప్పున అందజేస్తూ ఈ పనులు చేయించుకోవచ్చని ప్రభుత్వం సూచించింది. కానీ దీనిపై అంతగా అవగాహన లేని కారణంగా చాలా గ్రామాలు ముందుకు రావడం లేదు. మండల స్థాయి అధికారులు గ్రామాల్లో అవగాహ కల్పించడంతో పాటు ప్రభుత్వ స్థలాల గుర్తింపు తదితర వాటిని చేపట్టాల్సి ఉంటుంది. కానీ అధికారులు అంతగా పట్టించుకోకపోవడంతో వీటి పురోగతి మందగిస్తోంది. ఆయా గ్రామాల్లో డంపింగ్‌యార్డులను ఏర్పాటుచేసేందుకు సర్పంచులు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుంది. గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలు



బేల మండలం ఖాప్సి గ్రామంలో కొన్నేళ్ల క్రితం డంపింగ్‌యార్డు నిర్మాణాన్ని మొదలుపెట్టారు. కొద్ది వరకు తవ్వి మధ్యలోనే వదిలేయడంతో అసంపూర్తిగా కనిపిస్తోంది.

గుర్తించి అధికారులను సంప్రదించి వీటిని ఏర్పాటుచేయాల్సి ఉంటుంది. భవిష్యత్తులో డంపింగ్ యార్డుల్లో వర్మికంపోస్టు తయారు చేసేలా ప్రణాళికలు రూపొందించనున్నట్లు అధికారులు చెబుతున్నారు. గ్రామాల్లో చెత్త సేకరణ ప్రారంభిస్తే పారిశుద్ధ్యం మెరుగయ్యేందుకు ఆస్కారం ఉంటుంది. తద్వారా సీజనల్ వ్యాధులు సైతం తగ్గుముఖం పట్టేందుకు అవకాశం ఉంటుంది.

సెప్టెంబర్‌లోపు ఏర్పాటుచేస్తాం

రాజేశ్వర్ రాఠోడ్, జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖాధికారి

జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో డంపింగ్‌యార్డులు ఏర్పాటు చేస్తున్నాం. ఇందుకు సంబంధించి ఇది వరకు అధికారులకు పలు సూచనలు చేశాం. ముఖ్యంగా ఇంటింటి చెత్తను సేకరించేందుకు ఉపాధి కూలీలను సైతం వినియోగించనున్నాం. ఆయా గ్రామాల సర్పంచులు చొరవ తీసుకొని వీటి ఏర్పాటుకు ముందుకొస్తే బాగుంటుంది. సెప్టెంబర్ వరకు అన్ని గ్రామాల్లో చెత్త సేకరణతో పాటు డంపింగ్‌యార్డులు ఏర్పాటుచేసేలా కార్యాచరణ రూపొందించాం.

అవార్డు గ్రహీతకు హార్దిక శుభాకాంక్షలు
మాకు మార్గదర్శకులు, విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించినందుకుగాను తేది: 26/01/2017 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ న్యాయవాది అవార్డు గ్రహీత మరియు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విక్రమ్‌జిత్ దుగ్గల్ రామగుండం పోలీస్ కమిషనర్ గారి చేతుల మీదుగా "ఉత్తమ ఫ్యామిలీ లీగల్ కౌన్సిలర్" అవార్డు అందుకున్న సందర్భంగా వారికి మా హార్దిక శుభాకాంక్షలు.
సిహెచ్.శిల్పశర్మ, న్యాయవాది మంచిర్యాల జిల్లా కోర్టు
శుభాకాంక్షలతో... ఫ్యామిలీ మెంబర్స్
సువర్ణం పార్థివ్‌శర్మ | సువర్ణం అనురాగ్ భరద్వాజ్ | సువర్ణం సాన్వి

ఉత్తమ అవార్డు గ్రహీతకు హార్దిక శుభాకాంక్షలు
సౌమ్యులు, కార్యదీక్షాపరులు శ్రీ నీలి శ్రీనివాస్ సోము యాడ్స్ మంచిర్యాల గారు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గౌ॥ శ్రీ ఆర్.వి.కర్ణన్ జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా "హరితమిత్ర" అవార్డు అందుకున్న సందర్భంగా వారికివే హార్దిక శుభాకాంక్షలు.
శ్రీ నీలి శ్రీనివాస్ సోము యాడ్స్ ఛైర్మన్, మంచిర్యాల
జె.సుభాష్‌గౌడ్ Tax Consultant, మంచిర్యాల | బి.సాయికిరణ్ మంచిర్యాల | చిలువేరు శ్రీనివాస్ మంచిర్యాల
సాయిని రవి మంచిర్యాల | రావుల మహేశ్వర్ మంచిర్యాల | రాచర్ల శ్రీధర్ RTC కండక్టర్, మంచిర్యాల
బి.కుమార్, Innovative Computer Education Centre, మంచిర్యాల

అవార్డు గ్రహీతకు హార్దిక శుభాకాంక్షలు
విధి నిర్వహణలో ఉత్తమ సేవలకు గాను 15 ఆగస్టు రోజున కలెక్టర్ గారి చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన శ్రీ కొమ్మెర సత్యనారాయణ గారికి ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
శ్రీ కొమ్మెర సత్యనారాయణ గారు IEC, Nodel Officer, DRDA, మంచిర్యాల
శ్రీమతి క్రిష్ణవేణి
కూతురు: సాయిశ్రీ, కుమారుడు: శ్రీశాంత్

అవార్డు గ్రహీతలకు హార్దిక శుభాకాంక్షలు
శ్రీ చంద్రశేఖర్ D.P.O., మంచిర్యాల జిల్లా
కె.నాగేశ్వర్‌రెడ్డి M.P.D.O., Jaipur
విధి నిర్వహణలో విశిష్ట సేవలందించినందుకు శ్రీ చంద్రశేఖర్ DPO గారు మరియు కార్యనిర్వహణలో ప్రముఖపాత్ర పోషించిన శ్రీ నాగేశ్వర్‌రెడ్డి MPDO గారు మరియు ఉత్తమ గ్రామ పరిపాలన అందించిన శ్రీ బోయిని స్వాతి-సంపత్, సర్పంచ్ గారు, గౌ॥ శ్రీ ఆర్వీ కర్ణన్ జిల్లా కలెక్టర్ మరియు ప్రభుత్వ విప్ శ్రీ నల్లాల ఓదెలు గార్ల చేతుల మీదుగా ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు అందుకున్న సందర్భంగా వారికివే మా హార్దిక శుభాకాంక్షలు.
బోయిని స్వాతి-సంపత్ సర్పంచ్, నర్సింగపూర్ (ఎస్), జైపూర్ (మం॥)
శుభాకాంక్షలతో...
సతీష్‌కుమార్ EOPRD, Jaipur
రాజేష్‌కుమార్ పంచాయతీ సెక్రటరీ
జాగటి గోపాల్, MPTC, షెట్‌పల్లి
ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది, నర్సింగపూర్ (ఎస్)

అవార్డు గ్రహీతకు హార్దిక శుభాకాంక్షలు
బికర్ణదాస్ గారు తహసీల్దార్ దహేగాం
జి.స్వర్ణ గారు PGHM ZPSS కొంచవెల్లి
రైతులకు ఉత్తమ సేవలు అందించినందుకు బికర్ణదాస్ గారికి మరియు SSCలో 100% ఉత్తీర్ణత సాధించినందుకు జి.స్వర్ణ గారికి స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఉత్తమ అవార్డు అందుకున్నందుకు వారికి హార్దిక శుభాకాంక్షలు.
గడ్డం తిరుపతిగౌడ్ TRS నాయకుడు, కొంచవెల్లి

ఉత్తమ అవార్డు గ్రహీతకు శుభాకాంక్షలు
అంకితభావంతో పనిచేసి, అందరి మన్ననలు పొంది, జ్యుడీషియల్ డిపార్టుమెంట్‌లో ఉత్తమ సేవలందించినందుకు గాను నేడు గౌ॥ శ్రీ ఆర్వీ కర్ణన్ జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా అవార్డు అందుకున్న శుభసందర్భంగా వారికి ఇవే మా హార్దిక శుభాకాంక్షలు. అభినందనలతో..
శ్రీ యం.సత్యనారాయణ గారు Sr. Superintendent Sr. Civil Judge's Court, Mancherial
భార్య: ఎం.ఉమాదేవి
కుమారులు: ఎం.వినాయక్, B.Tech. ఎం.సాయిచరణ్

అవార్డు గ్రహీతకు హార్దిక శుభాకాంక్షలు
సౌమ్యులు, కార్యదీక్షాపరులు కుమారి వి.సౌజన్య FBO సోమన్‌పల్లి గారు స్వాతంత్ర్య దినోత్సవం రోజున జిల్లా కలెక్టర్ R.V. కర్ణన్ గారి చేతుల మీదుగా "హరితమిత్ర" అవార్డు అందుకున్న సందర్భంగా వారికివే హార్దిక శుభాకాంక్షలు
వి.సౌజన్య ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సోమన్‌పల్లి, చెన్నూరు (మం.), మంచిర్యాల జిల్లా.
చెలుకు తిరుపతిరెడ్డి సర్పంచ్, సోమన్‌పల్లి సర్పంచుల ఫోరం అధ్యక్షులు, చెన్నూరు (మం॥) | భీముని సునీత-బాపగౌడ్ MPTC- సోమన్‌పల్లి | తోకల లింగయ్య ఉపసర్పంచ్ సోమన్‌పల్లి
తోకల దేవేందర్ V.S.S. అధ్యక్షులు-సోమన్‌పల్లి | ఎదుల శ్రీనివాస్ విద్యాకమిటీ ఛైర్మన్, సోమన్‌పల్లి | మరియు గ్రామప్రజలు సోమన్‌పల్లి

ఉత్తమ అవార్డు గ్రహీతకు అభినందనలు
స్నేహశీలి, ప్రేమశీలి, మృధుస్వభావి అయినటువంటి శ్రీ చిట్యాల సత్యనారాయణ రావు గారు శ్రీ గౌ॥ ఐ.కె.రెడ్డి మంత్రి గారి చేతుల మీదుగా అవార్డు అందుకున్న శుభ సందర్భంగా వారికి ఇవే మా శుభాకాంక్షలతో..
శ్రీ చిట్యాల సత్యనారాయణ రావు నాయబ్ తహసీల్దార్ (తనిఖీ) ముథోల్ క్లస్టర్, R/o. పాన్కల్
హట్టిరావ్ లక్ష్మణ్ డీలర్ల సంఘం అధ్యక్షులు, తానూర్ | జాదవ్ దర్శేందర్ డీలర్ల సంఘం సలహాదారులు, తానూర్ | ఎస్.సాహెబ్‌రావు డీలర్ల సంఘం వైస్‌ప్రెసిడెంట్, తానూర్ | కులకర్ణి శంకర్ డీలర్ల సంఘం క్యాషియర్, తానూర్
తానూర్ మం॥ డీలర్ల సంఘం సభ్యులు

అవార్డు గ్రహీతకు హార్దిక శుభాకాంక్షలు
Sri M.Umeshwar Rao
Superintendent, Junior Civil Judge's Court, Chennur
సౌమ్యులు, కార్యదీక్షాపరులు శ్రీ ఉమేశ్వర్‌రావు Superintendent, Junior Civil Judge's Court, Chennur గారు గౌ॥ శ్రీ ఆర్.వి.కర్ణన్ జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న సందర్భంగా వారికివే మా హార్దిక శుభాకాంక్షలు.
With Best Compliments from JCJ Court, Chennur
N.Srinivas Typist | Rathod Kavitha Steno | S.Hareesh Jr. Asst. | S.Kartheek Jr. Asst.
S.prakash Jr. Asst. | Ch.Shivakrishna Copyist | Gousia Begum Field. Asst.
Abdul Kaleem Process Server | Dilnawaz Process Server | E.Krishna Office Subordinate
P.Lingaswamy Office Subordinate | Saritha Office Subordinate | Kalpana Office Subrdinate


ఆదిలాబాద్‌లో ప్రజాప్రతినిధులు, చిన్నారులతో మంత్రి జోగు రామన్న, పాలనాధికారి బుద్ధప్రకాశ్ ఎం.జ్యోతి, జడ్పీ ఛైర్‌పర్సన్ శోభారాణి, ఎమ్మెల్యే బాపురావు


ఆసిఫాబాద్: లబ్ధిదారునికి ఆటో పంపిణీ చేస్తున్న శాసన మండలి ఛైర్మన్ స్వామిగౌడ్, పాలనాధికారి చంపాలాల్, ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, కోనప్ప


నిర్మల్‌లో గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి ఐకేరెడ్డి, అధికారులు


మంచిర్యాలలోని కవాతు మైదానంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు, పాలనాధికారి కర్ణన్, ఇతర అధికారులు


నార్నూర్ మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద జాతీయ జెండాకు వందనం చేస్తున్న గ్రామస్థులు

మదినిండా తిరంగా జెండా

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా మంగళవారం స్వాతంత్ర్య దినం వేడుకలు అంబరాన్నంటాయి. వాడవాడలా త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రాల్లో జరిగిన వేడుకల్లో నేతలు నాటి పోరాట ఘట్టాలను గుర్తు చేసుకున్నారు. అధికారులు, ప్రభుత్వ పెద్దలు పాల్గొన్న ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వ ప్రగతి వేదిక ఆవిష్కృతమైంది. శకటాల ప్రదర్శన, సాంస్కృతిక ఉత్సవాలు ఆకట్టుకున్నాయి. ఆపన్నులకు ఆర్థిక సాయం పంపిణీ వంటివి జరిగాయి. పట్టణాలు, గ్రామాల్లోనూ వేడుకలు కోలాహలంగా సాగాయి.


కుభీరులో భారీ జాతీయ జెండాతో ర్యాలీ


రామకృష్ణాపూర్‌లో సింగరేణి కార్మికవాడలో...


ఖానాపూర్: దేశభక్తి పాటపై నృత్యం చేస్తున్న గిరిజన ఆశ్రమ విద్యార్థులు


దిలావర్‌పూర్‌లో జెండాతో చిన్నారి

ఆదిలాబాద్‌లో...

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT


ఆదిలాబాద్: పోలీసుల కవాతు


నిర్మల్‌లో విద్యార్థుల డప్పు చప్పుళ్లు


ఆసిఫాబాద్‌లో అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమం


ఆదిలాబాద్‌లో...


ఆదిలాబాద్: బతుకమ్మ వేషధారణలో...

నిర్మల్‌లో...


భైంసాలో విద్యార్థుల నృత్యాలు


మంచిర్యాలలో యుద్ధ విన్యాసం ప్రదర్శిస్తున్న పోలీసులు


నిర్మల్‌లో సాంస్కృతిక నృత్యాలు చేస్తున్న విద్యార్థులు


మంచిర్యాలలో విద్యార్థుల నృత్య ప్రదర్శన


కెరమెరిలో రాకెట్‌తో, వివిధ నాయకుల వేషధారణలో విద్యార్థులు


మంచిర్యాల: నృత్యం చేస్తున్న సాంఘిక సంక్షేమశాఖ పాఠశాల విద్యార్థులు


ఆదిలాబాద్‌లో విద్యార్థుల గుస్సాడీ ప్రదర్శన


నిర్మల్‌లో అటవీశాఖ ర్యాలీ


మంచిర్యాల: జాతీయ గీతంపై నృత్యం చేస్తున్న విద్యార్థులు


బెల్లంపల్లి: బజార్ ఏరియా జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థుల ప్రదర్శన

తెలంగాణ కళాకారులకు అవకాశాలు కల్పిస్తా

సినీ నిర్మాత డాక్టర్ రవికిరణ్


నిర్మాత డాక్టర్ రవికిరణ్‌ను సన్మానిస్తున్న తాంసి గ్రామస్థులు

తాంసి, న్యూస్‌టుడే: తెలంగాణ ప్రాంతంలో మంచి ప్రతిభ ఉన్న కళాకారులకు సినిమా అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని సప్తగిరి ఎల్ఎల్‌బి సినిమా నిర్మాత డాక్టర్ రవికిరణ్ అన్నారు. మంగళవారం తన సొంత గ్రామమైన మండల కేంద్రం తాంసిని నిర్మాత సందర్శించారు. గ్రామస్థులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఏ రంగంలోనైనా కష్టపడితే మంచి ఫలితం తప్పక వస్తుందని, ఇందుకు తన జీవితమే నిదర్శమని చెప్పారు. సప్తగిరి ఎక్స్‌ప్రెస్, సప్తగిరి ఎల్‌ఎల్‌బి సినిమాల్లో చాలా మంది తెలంగాణ కళాకారులకు, కార్మికులకు అవకాశాలు కల్పించానని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా అందాలు సినిమా నిర్మాణానికి అనుకూలంగా ఉన్నయాని, త్వరలో నిర్మించే సినిమాను కూడ ఇక్కడే చిత్రీకరిస్తామన్నారు. అనంతరం తాను చిన్నతనంలో చదివిన పాఠశాల, ఆటాలాడిన వాగు, అంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించారు. కల్యాణ మండపం నిర్మాణానికి రూ. 2.5 లక్షలు విరాళంగా అందిస్తున్నట్లు తెలిపారు. తాంసి కస్తూర్బా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలకు ముగ్ధుడై రూ. 7 వేల నగదును విద్యార్థులకు బహుమతిగా ఇచ్చారు. గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, జ్ఞానోదయ, అంబేడ్కర్ యువజన సంఘాలు, యాదవ, ముదిరాజ్ సంఘాల ప్రతినిధులు డాక్టర్ రవికిరణ్‌ను శాలువా, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు రఘువీర్‌యాదవ్, సర్పంచి అడెళ్లు, ఎంపీటీసీ సభ్యులు గంగారాం, నరేష్‌బాబు, తెరాస మండల అధ్యక్షుడు కృష్ణ, వీడీసీ అధ్యక్ష, కార్యదర్శులు గోవర్ధన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, కోశాధికారి నారాయణరెడ్డి, యాదవ సంఘం మండల అధ్యక్షుడు రామన్నయాదవ్, మాజీ ఎంపీపీ అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పంద్రాగస్టు వేడుకలు


గ్రంథాలయంలో జెండావిష్కరించి వందనం..


దేవాదాయ శాఖ కార్యాలయంలో..


బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో..

ఆదిలాబాద్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: జిల్లాలో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం ఆయా శాఖల కార్యాలయాల్లో అధికారులు, పార్టీ కార్యాలయాల్లో నాయకులు జాతీయ జెండాలను ఎగురవేశారు.

గ్రంథాలయంలో.. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో లైబ్రేరియన్ భోజనం రాములు జాతీయ ఎండాను ఎగురవేశారు. కార్యక్రమంలో సిబ్బంది జి. హన్మంతు, ఎన్. కిరణ్, ఎస్. భగవాండ్లు, రాఠోడ్ ప్రకాశ్, మంగమ్మ, దామోదర్, డిజిటల్ ఎంపవర్‌మెంట్ ఫౌండేషన్ ప్రతినిధి విక్రాంత్, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

దేవాదాయ శాఖలో.. దేవాదాయ శాఖలో సహాయ కమిషనర్ విజయరామారావు జాతీయ జెండాను ఎగురశారు. ఇన్‌స్పెక్టర్ రాజమౌళి, సిబ్బంది లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో.. జీఎంటీడీ బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో డీజీఎ ఎస్. నాగిరెడ్డి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏజీఎం ఎం.ఎం. రెడ్డి, అంతర్గత విత్త సలహాదారుడు గంగాధర్, సిబ్బంది గణేష్, దేవిదాస్ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల శాఖలో.. జిల్లా పరిశ్రమల శాఖలో జీఎం రాంకిషన్‌నాయక్ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో సిబ్బంది సహాయ సంచాలకుడు మధుసుధనాచారి, పర్యవేక్షకుడు ఎ. సత్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల త్యాగాలు మరువద్దు

- ఆదిలాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక

ఆదిలాబాద్ నేరవిభాగం: భారత దేశానికి స్వాతంత్ర్యం రావడంలో కీలకపాత్ర పోశించిన మహనీయుల త్యాగాలు ఎన్నటికీ మరిచిపోవద్దని ఆదిలాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లా కోర్టు ఆవరణలో న్యాయవాదులు, న్యాయమూర్తులు, సిబ్బంది కలిసి జరిపిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బార్ అసోసియేషన్ భవనం ఎదుట త్రివర్ణ పతాకాన్ని ఎరుగరవేశారు. ఆమె మాట్లాడుతూ విదేశీయుల చేతుల్లో బానిసగా ఉన్న భారతదేశం ఆ సంకెళ్లను తెంచుకుని, ప్రస్తుతం ప్రపంచ దేశాల దృష్టి మళ్లించేలా ముందడుగు వేస్తుందన్నారు. క్రీడా పోటీల్లో గెలుపొందిన న్యాయవాదులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మోహన్‌సింగ్, ఉపాధ్యక్షులు గంగారాం, కార్యదర్శి నాగేశ్వర్, సంయుక్త కార్యదర్శి సంగెం సుధీర్, క్రీడల కార్యదర్శి బద్రీశ్వర్, ప్రభుత్వ ప్లీడర్లు రమణారెడ్డి, మల్లికార్జున్, మృత్యుంజయ, శ్రీరాం, భద్రాద్రి, న్యాయవాదులు అమరేందర్ రెడ్డి, నగేష్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

వైద్యులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు


చిన్నారుల నృత్యాలు


రిమ్స్ ఆడిటోరియంలో కవిత డ్యాన్స్ అకాడమీ సాంస్కృతిక కార్యక్రమం

ఎదులాపురం: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను రిమ్స్ విద్యార్థులు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆడిటోరియంలో ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. దేశభక్తి గేయాలపై విద్యార్థులు చేసిన విన్యాసాలకు ఆహుతులు మంత్రముగ్ధులయ్యారు. వీరితో పాటు కవిత డ్యాన్స్ అకాడమీ వారి చిన్నారులు సైతం మనసుకు హత్తుకునేలా విన్యాసాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అకాడమీ చిన్నారులకు రిమ్స్ సంచాలకుడు అశోక్ ప్రశంసాపత్రాలు అందజేశారు. అదే విధంగా రిమ్స్‌లో విశేష సేవలందిస్తున్న వైద్యులు కుడ్మెత మనోహర్, దీపక్, స్మిత, నర్సింగ్ సిబ్బంది, ఇతర సిబ్బందికి సైతం ప్రశంసాపత్రాలు అందించి వారిని అభినందించారు. కార్యక్రమంలో ఆచార్యులు, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, కళాశాల, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

గమ్యం చేరాలంటే వాగు దాటాల్సిందే..


ఎమ్మెల్యే రేఖానాయక్ చేతి పట్టుకొని వాగును దాటిస్తున్న డ్రైవర్

ఇంద్రవెల్లి, న్యూస్‌టుడే: దేశ ప్రజలు 71వ స్వాతంత్ర్య వేడుకలను జరుపుకొంటున్న వేళలో ఎమ్మెల్యే రేఖానాయక కు వాగు దాటడం తప్పలేదు. మారుమూల గ్రామాలకు స్వాతంత్ర్య ఫలాలు ఎంత వరకు అందాయే ఈ చిత్రాలే నిదర్శనం. మంగళవారం మండలంలోని గిన్నెర బిక్కుతండా గ్రామానికి వెళ్తుండగా వాగును దాటాల్సి వచ్చింది. వాగుపై నిర్మించే వంతెన వర్షాలతో నిలిపి వేశారు. దీంతో ప్రజలు నిత్యం కష్టాలు పడుతున్నారు. ఎమ్మెల్యే వాగును కష్టంతో దాటుతుండగా 'న్యూస్‌టుడే' కెమెరా కు చిక్కిన చిత్రాలు ఇవి...

చిత్రాలు: బండారి లక్ష్మీనర్సయ్య

క్యాంపు కార్యాలయంలో స్వాతంత్ర్యదినోత్సవ సందడి

పాలనాప్రాంగణం, న్యూస్‌టుడే: పాలనాధికారి బుద్ధప్రకాష్‌ఎం. జ్యోతి క్యాంపు కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ సందడి నెలకొంది. పాలనాధికారి తన సతీమణి, ఐఆర్ఎస్ అధికారిణి సోనిబాలదేవితో కలసి జాతీయజెండాను ఆవిష్కరించారు. పిల్లలు అవంత్, అతదీప్‌లు పాల్గొన్నారు. ఇక్కడ జరిగిన వేడుకలకు శిక్షణ ఐఏఎస్ అధికారి గోపి, డీఆర్వో శంకర్, పాలనాప్రాంగణ ఏవో సంజయ్, సీసీలు ప్రమోద్, హన్మంత్‌రావు, క్యాంపు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


మహాత్ముడి చిత్రపటానికి పూలమాలవేస్తున్న పాలనాధికారి సతీమణి సోనిబాలదేవి

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

ఇచ్చోడ: ఇచ్చోడ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వారు విద్యార్థులను గోపికలు, శ్రీకృష్ణుడి వేషధారణలు ధరింపజేసి గ్రామంలోని పురవీధుల నుంచి శోభాయాత్రను నిర్వహించారు. భక్తులు కోలాటం ఆడారు. ప్రధాన కూడళ్ల వద్ద ఉట్టికొట్టె కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం గోకులాష్టమి విశిష్టతను పాఠశాలలో విద్యార్థులకు ఆచార్యులు వివరించారు. కార్యక్రమంలో ప్రధానాచార్యుడు కె. నారాయణ రెడ్డి, కార్యదర్శి అంగ రాజేశ్వర్, పూర్వ విద్యార్థి కమిటీ అధ్యక్షుడు కత్తూరి సతీష్, రాజేందర్, కదం సుభాష్, ఎల్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గిర్నూర్, (బజార్‌హత్నూర్): బజార్‌హత్నూర్ మండలం గిర్నూర్ గ్రామంలో మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. సాంస్కృతిక, ఉట్టికొట్టే, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బజార్‌హత్నూర్, ఇచ్చోడ మండలంలోని ఆయా పాఠశాలల విద్యార్థులు శ్రీకృష్ణ, గోపికల వేషధారణలో అందరిని ఆకట్టుకున్నారు. కృష్ణుని విగ్రహాన్ని మేళాతాళల మధ్య గ్రామంలోని పలు ప్రధాన విధుల గుండా ఊరేగించారు. కార్యక్రమంలో యాదవ సంఘం మండల అధ్యక్షుడు రమణ యాదవ్, ఉపాధ్యక్షుడు మల్లేశ్, సర్పంచి రేణుకాబాయి, సంఘ సభ్యులు గోవర్ధన్, చిన్నయ్య, శ్రావణ్, శ్రీనివాస్, రాములు, గణేష్, మురళీకృష్ణ, జనార్దన్, మల్లేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


గోపికా, కృష్ణ వేషధరణల్లో నృత్యం చేస్తున్న చిన్నారులు


ఇచ్చోడలో చిన్నారి గోపికలు, బాలకృష్ణులు

బంజారాల సంస్కృతికి ప్రతీక తీజ్ పండగ

ఇంద్రవెల్లి: బంజారల సంప్రదాయలకు, సంస్కృతికి ప్రతిక గా తీజ్ పండగ నిలుస్తుందని మాజీ ఎంపీ రాఠోడ్ రమేష్ అన్నారు. మంగళవారం సాయంకాలం మండలంలో హర్కపూర్ తండాలో తీజ్ పండగ ముగింపు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన బంజారలను ఉద్దేశించి మాట్లాడుతూ.. బంజార తండాలో చాల మంది బడి ఈడు పిల్లలు పాఠశాలలకు వెళ్లడం లేదని, వారిని తప్పని సరిగా పాఠశాలలకు పంపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. హర్కపూర్ తండా గ్రామానికి చెందిన జై సేవాలాల్ యువజన సంఘం లోని 80 మంది యువకులు తెరాస లో చేరడం హర్షనీయమన్నారు. ఆయనతో ఎంపీపీ జాదవ్ మీరాబాయి, మాజీ జడ్పీటీసీ సభ్యులు ఇందు బాయి, సాడిగే గంగన్న, తెరాస నాయకులు జాదవ్ ప్రకాశ్, ఎండీ మసూద్, రాఠోడ్ రోహిదాస్, పీఏసీఎస్ ఛైర్మన్ దిలీప్ మోరే తదితరులు పాల్గొన్నారు.

ఉట్నూరు గ్రామీణం: తీజ్ ఉత్సవాలు బంజారాల సంస్కృతికి ప్రతీక అని ఉట్నూరు ఆర్డీఓ విద్యాసాగర్, మాజీ ఎమ్మెల్యే రాఠోడ్ సుమన్‌బాయి అన్నారు. మంగళవారం ఉట్నూరు మండల కేంద్రంలోని జగదంబా ఆలయం, దుర్గాదేవి ఆలయం, సుభాష్‌నగర్, లక్కారం పంచాయతీ పరిధిలోని వేణునగర్‌లోని బంజార మహిళలు,యువతులు భక్తి శ్రద్ధలతో తీజ్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ తీజ్ వేడుకలకు ఆర్డీఓతో పాటు మాజీ ఎమ్మెల్యే సుమన్ రాఠోడ్‌లు హాజరయ్యారు. అనంతరం తీజ్ ఉత్సవాల ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం మహిళలు, యువతులు పాటలు పాడుతూ నృత్యాలు చేశారు . ఈ కార్యక్రమంలో గంగారాం నాయక్, నారాయణ, భానోత్ రామారావ్, శివాజీ నాయక్, రామేశ్వర్, జాదవ్ రమణానాయక్, జగన్ ,బాలేరావ్ నాయక్, ఉమాజీనాయక్, కిషన్, జైవంత్‌రావ్, రామారావ్‌తో పాటు పలువురు నాయకులు కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.


తీజ్ పండగకు ముగింపు పలుకుతున్న మాజీ ఎంపీ రాఠోడ్ రమేష్

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

ఆదిలాబాద్‌లో


ఆదిలాబాద్ షెడ్యూల్డ్ కులాల సేవా అధికార సంస్థ శకటం


మిషన్ భగీరథ శకటం


వైద్య ఆరోగ్యశాఖ శకటం

నిర్మల్‌లో


నిర్మల్‌లో అటవీశాఖ శకటం

మంచిర్యాలలో


మంచిర్యాలలో మొదటి బహుమతి పొందిన అంగన్‌వాడీ కేంద్రం


రెండవ బహుమతి: మిషన్ భగీరథ శకటంలో ఇంటింటికి మంచినీరు


మూడో బహుమతి: విద్యాశాఖ, వయోజన విద్య ప్రదర్శనలు


నిర్మల్ పశుసంవర్ధక శాఖ శకటం

కుమురంభీం



ఆసిఫాబాద్‌లో మొదటి స్థానంలో నిలిచిన వైద్య ఆరోగ్య శాఖ శకటం


ద్వితీయ స్థానంలో ఆర్‌డబ్ల్యుఎస్ శకటం


తృతీయ స్థానంలో డీఆర్‌డీఏ శకటం


నిర్మల్ అగ్నిమాపకదళం

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT


గణతంత్ర దినోత్సవంలో పాల్గొనే ఆర్‌డీసీ కెడెట్లకు డ్రిల్‌పై శిక్షణ ఇస్తున్న ఎన్‌సీసీ అధికారులు

ఆర్డీసీ శిబిరానికి ఎంపికైన కెడెట్లకు ప్రత్యేక శిక్షణ

ఆదిలాబాద్ గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదిలాబాద్ మండలంలోని మావల గ్రామ పంచాయతీ పరిధిలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో 32 తెలంగాణ బటాలియన్ ఆధ్వర్యంలో ఏడు రోజులుగా కొనసాగుతున్న ఎన్‌సీసీ శిబిరంలో మంగళవారం జాతీయ థల్ సైనిక్ శిబిరానికి ఎంపికైన కెడెట్లకు అధికారులు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. తొలుత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ చేసి మొక్కలు నాటారు. అనంతరం ఫైరింగ్, మ్యాప్‌రీడింగ్, బ్యాటిల్‌క్రాఫ్ట్, మిలిటరీలపై విద్యార్థులకు మెలకువలు నేర్పించారు. వచ్చే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనున్న ఆర్‌డీసీ కెడెట్‌లకు డ్రిల్, ఫైరింగ్, ఫీల్డ్‌క్రాఫ్ట్ తదితర అంశాలలో శిక్షణ అందించారు. కార్యక్రమంలో శిబిరం కమాండింగ్ లెఫ్టినెంట్ కల్నల్ సనాల్ కుమార్, ఎన్‌సీసీ అధికారులు జగ్‌రావు, పి.నరెందర్, అశోక్, స్వరూపరాణి, శ్రీనివాస్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన విద్య, వైద్యం అభివృద్ధికి ప్రత్యేక కృషి

★ ఐటీడీఏ ఏపీఓ జనరల్ కుమ్ర నాగోరావు

ఉట్నూరు, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు ఐటీడీఏ ఏపీఓ జనరల్ కుమ్ర నాగోరావు అన్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం ఆయన ఇక్కడి ఐటీడీఏ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ..గిరిజనులకు విద్యా, వైద్యం, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు జిల్లా పాలనాధికారి బుద్ధప్రకాష్ ఎం.జ్యోతి, ఐటీడీఏ ఇన్‌ఛార్జి పీఓ కర్ణన్ నేతృత్వంలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులకు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీడబ్ల్యూఏసీ ఛైర్మన్ కనక లక్కేరావు, ఆర్డీఓ విద్యాసాగర్, డీడీ పోచం, ఎంపీపీ విమల, జడ్పీటీసీ సభ్యుడు జగ్జీవన్, సర్పంచి బొంత ఆశారెడ్డి, ఏఓ పెందూర్ భీము, ప్రత్యేక అధికారి సనత్‌కుమార్‌శాస్త్రి, ఏజెన్సీ వైద్యాధికారి కుమ్ర బాలు, జిల్లా ఉపవైద్యాధికారి ప్రభాకర్‌రెడ్డి, ఏటీడీఓ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు..

పంద్రాగస్టు వేడుకలల్లో భాగంగా గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గేయాలపాన అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు గిరిజన నాయకుడు జాధవ్ రమణానాయక్ నగదు బహుమతిని అందజేసి అభినందించారు.


ప్రసంగిస్తున్న ఐటీడీఏ ఏపీఓ జనరల్ కుమ్ర నాగోరావు



గిరిజన విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన; నృత్యం చేస్తున్న గిరిజన విద్యార్థులు


ఉట్నూరులో జాతీయ జెండాకు చిక్కులు పడడడంతో సరిచేస్తున్న తెరాస నాయకుడు రాములు


స్తంభం ఎక్కి జెండాను సరిచేస్తున్న దృశ్యం

జెండా చిక్కులు..

ఉట్నూరు పాతబస్టాండ్‌లో తెరాస నాయకుడు రాములు జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న సమయంలో దానికి చిక్కులు పడ్డాయి. ఎంత ప్రయత్నించినా జెండా చిక్కులు వీడకపోవడంతో చివరికి ఓ వ్యక్తిని స్తంభంపైకి ఎక్కించి జెండాను సరిచేయాల్సి వచ్చింది.

- న్యూస్‌టుడే, ఉట్నూరు

పోలీసు పటాలంలో ఘనంగా వేడుకలు

గుడిపేట (మంచిర్యాల గ్రామీణం), న్యూస్‌టుడే: హాజీపూర్ మండలం గుడిపేటలోని తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీసు 13వ పటాలంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండా పండగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పటాలం కమాండెంట్ జీవీఎస్. మూర్తి జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీసు అమరవీరులకు నివాళులు అర్పించారు. పటాలం పోలీసులు ప్రత్యేకంగా చేసిన పరేడ్ పలువురిని అలరించింది. అనంతరం విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పటాలం అదనపు కమాండెంట్ తాజుద్దీన్, ఆర్‌ఐలు లెనిన్‌బాబు, సతీష్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


జాతీయ జెండాను ఎగురవేసి సెల్యూట్ చేస్తున్న కమాండెంట్ జీవీఎస్.మూర్తి, తదితరులు

ప్రతిభ



ముఖ్యమైన తేదీలు

★ యూపీఎస్సీలోని వివిధ ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: *31 ఆగస్టు*

★ ఇంటెలిజెన్స్ బ్యూరోలోని ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: *2 సెప్టెంబరు*

★ నిట్ రూర్కెలాలోని ఉద్యోగాలకు చివరి తేదీ: *11 సెప్టెంబరు*

★ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో నాన్‌టీచింగ్ పోస్టులకు: 18 సెప్టెంబరు

3562 ప్రొబేషనరీ ఆఫీసర్లు

ఉద్యోగాలు Jobs

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ ప్రొబేషనరీ ఆఫీసర్లు/ మేనేజ్‌మెంట్ ట్రెయినీస్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ మొత్తం ఖాళీలు: 3562

★ అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 20 నుంచి 30 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు అయిదు సంవత్సరాలు, ఓబీసీ (నాన్ క్రీమీ లేయర్) అభ్యర్థులకు మూడు సంవత్సరాలు, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు పది సంవత్సరాలు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.

★ ఎంపిక: ఆన్‌లైన్ రాతపరీక్ష (ప్రిలిమ్స్, మెయిన్), ఇంటర్వ్యూ ఆధారంగా.

★ **పరీక్ష విధానం:**

★ **ప్రిలిమినరీ ఎగ్జామినేషన్:** ఇంగ్లిష్ లాంగ్వేజ్ (30 ప్రశ్నలు, 30 మార్కులు), క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ (35 ప్రశ్నలు, 35 మార్కులు), రీజనింగ్ ఎబిలిటీ (35 ప్రశ్నలు, 35 మార్కులు) నుంచి మొత్తం 100 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు: 100. కాల వ్యవధి: 1 గంట.

★ **మెయిన్ ఎగ్జామినేషన్:** రీజనింగ్ అండ్ కంప్యూటర్ ఆప్టిట్యూడ్ (45 ప్రశ్నలు, 60 మార్కులు, 60 నిమిషాలు), జనరల్/ ఎకానమీ/ బ్యాంకింగ్ అవేర్‌నెస్ (40 ప్రశ్నలు, 40 మార్కులు, 35 నిమిషాలు), ఇంగ్లిష్ లాంగ్వేజ్ (35 ప్రశ్నలు, 40 మార్కులు, 40 నిమిషాలు), డేటా అనాలిసిస్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్ (35 ప్రశ్నలు, 60 మార్కులు, 45 నిమిషాలు) నుంచి మొత్తం 155 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు 200. కాల వ్యవధి: 3 గంటలు. ఇవి కాక ఇంగ్లిష్ లాంగ్వేజ్ (లెటర్ రైటింగ్ అండ్ ఎస్సే) నుంచి 25 మార్కులకు రెండు ప్రశ్నలు ఇస్తారు. దీనికి 30 నిమిషాల వ్యవధి ఉంటుంది.

★ ప్రిలిమ్స్, మెయిన్స్ రెండింటిలో నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది.

★ దరఖాస్తు రుసుము: ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.100, ఇతరులు రూ.600 దరఖాస్తు రుసుమును ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా చెల్లించాల్సి ఉంటుంది.

★ ప్రిలిమినరీ పరీక్ష తేదీలు: అక్టోబరు 7, 8, 14, 15

★ మెయిన్ ఎగ్జామినేషన్: 26 నవంబరు

★ తెలుగు రాష్ట్రాలకు పరీక్ష కేంద్రాలు (ప్రిలిమ్స్): చీరాల, చిత్తూరు, గుంటూరు, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, పుత్తూరు, రాజమండ్రి, శ్రీకాకుళం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.

★ మెయిన్స్: గుంటూరు, కర్నూలు, విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

★ చివరి తేదీ: ***5 సెప్టెంబరు***

వెబ్‌సైట్: **www.ibps.in**

నిట్, రూర్కెలాలో 203 ఖాళీలు

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రూర్కెలా ఇంజినీరింగ్, ఆర్కిటెక్చర్, సైన్స్, హ్యూమానిటీస్, మేనేజ్‌మెంట్ విభాగాల్లో ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✲ మొత్తం ఖాళీలు: 203 (అన్‌రిజర్వ్‌డ్ - 55, ఎస్సీ - 40, ఎస్టీ - 26, ఓబీసీ - 82)

✲ అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్

✲ ఖాళీ ఉన్న విభాగాలు/ స్పెషలైజేషన్స్/ అకడమిక్ గ్రూప్‌లు: బయోటెక్నాలజీ అండ్ మెడికల్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్, కెమికల్ ఇంజినీరింగ్, సెరామిక్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, కెమిస్ట్రీ, ఎర్త్ అండ్ అట్మాస్ఫియరిక్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ఫుడ్ ప్రాసెస్ ఇంజినీరింగ్, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, ఇండస్ట్రియల్ డిజైన్, లైఫ్ సైన్స్, మ్యాథమెటిక్స్, మెకానికల్ ఇంజినీరింగ్, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్, మైనింగ్ ఇంజినీరింగ్, ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, ఫిజిక్స్ అండ్ ఆస్ట్రానమీ, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్.

అర్హతలు: ఇంజినీరింగ్ విభాగాలలో పోస్టులకు ప్రథమ శ్రేణి మార్కులతో సంబంధిత విభాగంలో బీఈ/ బీటెక్ ఉత్తీర్ణులై ఉండాలి.

★ ఇండస్ట్రియల్ డిజైన్‌కి 60 శాతం మార్కులతో బీటెక్/ బీడీఈఎస్‌తోపాటు సంబంధిత విభాగంలో పీహెచ్‌డీ అవసరం.

★ ఆర్కిటెక్చర్ విభాగానికి ప్రథమ శ్రేణిలో బీఆర్క్, ఎంఆర్క్/ పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ సైన్స్/ హ్యూమానిటీస్, సోషల్ సైన్సెస్ విభాగాలకు సంబంధిత విభాగంలో ప్రథమ శ్రేణి మార్కులతో మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ పోస్టులకు మేనేజ్‌మెంట్‌లో ప్రథమ శ్రేణి మార్కులతో ఎంబీఏ/ పీడీజీబీఎం తోపాటు పీహెచ్‌డీ అవసరం.

★ ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

చివరి తేదీ: ***11 సెప్టెంబరు***

వెబ్‌సైట్: **nitrkl.ac.in**

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ మొత్తం ఖాళీలు: 15.

★ డాక్యుమెంటేషన్ కమ్ టెక్నికల్ అసిస్టెంట్/ లైబ్రేరియన్ - 1.

★ సీనియర్ అసిస్టెంట్ - 2 (ఏదైనా డిగ్రీతోపాటు సంబంధిత విభాగంలో అనుభవం అవసరం).

★ జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ - 1.

★ స్టెనోగ్రాఫర్ - 4 (ఏదైనా డిగ్రీతోపాటు లోయర్ స్టెనోగ్రఫీ, టైప్ రైటింగ్‌లో సర్టిఫికెట్, కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం).

★ ల్యాబొరేటరీ అటెండెంట్ - 1.

★ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 2. (లైబ్రరీ సైన్స్/ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్‌లో 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ లేదా తత్సమాన అర్హతతోపాటు అనుభవం ఉండాలి. కంప్యూటర్ అప్లికేషన్‌లో డిప్లొమా ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.

★ జూనియర్ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 1.

★ లైబ్రరీ అటెండెంట్ - 2 (ఎస్ఎస్‌సీ లేదా తత్సమాన అర్హతతోపాటు సంబంధిత విభాగంలో సర్టిఫికెట్ అవసరం).

★ మెస్ సూపర్‌వైజర్ - 1.

★ దరఖాస్తు: 18 ఆగస్టు నుంచి 18 సెప్టెంబరు వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

★ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: ***29 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **uohyd.ac.in**

ఇంటెలిజెన్స్ బ్యూరోలో 1300 ఖాళీలు



కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇంటెలిజెన్స్ బ్యూరో అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ (గ్రేడ్-2)/ ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ 2017 కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ **పోస్టు పేరు:** అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్/ ఎగ్జిక్యూటివ్

★ **ఖాళీలు:** 1300 (అన్ రిజర్వ్‌డ్ - 951, ఓబీసీ - 184, ఎస్సీ - 109, ఎస్టీ - 56).

★ **అర్హత:** ఏదైనా గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉంటే మంచిది.

★ **వయసు:** 18 నుంచి 27 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్లు, ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.

★ **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ **పరీక్ష విధానం:** టైర్ - 1, టైర్ - 2 అనే రెండు రాత పరీక్షలు నిర్వహిస్తారు.

★ **టైర్ – 1:** ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ ఎనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. 100 మార్కులు. వ్యవధి: 60 నిమిషాలు. నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది. టైర్ - 1 లో అర్హత సాధించిన అభ్యర్థులకు టైర్ - 2 పరీక్ష నిర్వహిస్తారు.

★ **టైర్ – 2:** డిస్క్రిప్టివ్ తరహాలో ఉంటుంది. ఎంపిక చేసిన అంశంపై ఎస్సే రాయాల్సి ఉంటుంది (దీనికి కేటాయించిన మార్కులు 30). మరో ప్రశ్నగా 20 మార్కులకు ఇంగ్లిష్ కాంప్రెహెన్షన్ అండ్ ప్రిసైజ్ రైటింగ్ ఉంటుంది. మొత్తం వ్యవధి - 60 నిమిషాలు.

★ టైర్ - 2లో అర్హత సాధించిన అభ్యర్థులకు 100 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.

★ తెలుగు రాష్ట్రాలకు పరీక్ష కేంద్రాలు: విజయవాడ, హైదరాబాద్.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ చివరి తేదీ: ***2 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **www.mha.nic.in**

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఆన్‌లైన్ రిక్రూట్‌మెంట్ అప్లికేషన్ ద్వారా కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ అసిస్టెంట్ డైరెక్టర్ (కెమిస్ట్రీ) - 1.

★ అసిస్టెంట్ ఇంజినీర్ (ఎలక్ట్రికల్ - 1, మెకానికల్ - 2).

★ స్పెషలిస్ట్ (గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ (అనాటమీ - 8, అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ - 13, ఆప్తల్మాలజీ - 3, ఆర్థోపెడిక్స్ - 1, పీడియాట్రిక్ కార్డియాలజీ - 2, రేడియో థెరపీ - 10).

★ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ - 6.

★ డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ - 5.

★ లెక్చరర్ (మెకానికల్ - 1, ఎలక్ట్రికల్ - 1).

★ అర్హతలు, వయసు మొదలైన వివరాల కోసం వెబ్‌సైట్ చూడొచ్చు.

★ ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.

★ చివరి తేదీ: ***31 ఆగస్టు***

★ వెబ్‌సైట్: **www.upsconline.nic.in**

ఎగ్జిక్యూటివ్‌లు

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ కింది ఎగ్జిక్యూటివ్ పోస్టులను భర్తీ చేయనుంది.

★ హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ - 20

★ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ - 5

★ అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ - 2

★ ఎంపిక: యూజీసీ - నెట్ నవంబరు 2017లో సాధించిన స్కోరు ఆధారంగా.

★ అర్హతలు, వయసు మొదలైన పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడొచ్చు

★ వెబ్‌సైట్: **www.ongcindia.com**

ప్రవేశాలు — యూజీసీ నెట్ - 2017

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్/ జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ అర్హత కోసం నిర్వహించే యూజీసీ - నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నవంబరు 2017)కు నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ అర్హత: హ్యూమానిటీస్/ సోషల్ సైన్స్/ మేనేజ్‌మెంట్/ సైన్స్/ ఆర్ట్స్ విభాగాల్లో 55 శాతం మార్కులతో పీజీ లేదా తత్సమాన అర్హత అవసరం.

★ వయసు: అసిస్టెంట్ పోస్టులకు గరిష్ఠ వయోపరిమితి లేదు. జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయసు 1 నవంబరు 2017 నాటికి 28 సంవత్సరాలకు మించకూడదు.

★ పరీక్ష ఫీజు: జనరల్ అభ్యర్థులు రూ.1000, ఓబీసీ అభ్యర్థులు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.250 పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

★ పరీక్ష విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే ఈ పరీక్షలో మొత్తం మూడు పేపర్లు ఉంటాయి.

★ పేపర్ - 1: 50 ప్రశ్నలు, 100 మార్కులు, సమయం 1 గంట 15 నిమిషాలు.

★ పేపర్ - 2: 50 ప్రశ్నలు, 100 మార్కులు, సమయం 1 గంట 15 నిమిషాలు

★ పేపర్ - 3: మొత్తం మార్కులు 150. 75 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి 2.30 గంటలు.

★ తెలుగు రాష్ట్రాలకు పరీక్షా కేంద్రాలు: గుంటూరు, తిరుపతి, విశాఖపట్నం, హైదరాబాద్, వరంగల్.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ పరీక్ష తేదీ: 5 నవంబరు

★ చివరి తేదీ: ***11 సెప్టెంబరు***

వెబ్‌సైట్: **cbsenet.nic.in**

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ ఖాళీలు: సబ్ ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) - 21.

★ అర్హత: మెట్రిక్యులేషన్/ తత్సమాన ఉత్తీర్ణతతోపాటు సివిల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా అవసరం.

★ వయసు: 20 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో. ★ చివరి తేదీ: ***22 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **www.itbpolice.nic.in**

Mail your feedback to
pratibhadesk@eenadu.net

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 **Maximum Marks: 80** **Time: 45 Mts.**

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

Directions (Q.66 - 70): Study the following information carefully to answer the given questions.

In a college, there were 700 students in 2012. The college offers Engineering in five specializations - Computer Science, Civil, Electrical, Mechanical and Biotechnology. Out of the total number of male students in the college, 30% study Computer Science, 15% study Civil, 18% study Electrical, 12% study Mechanical and the remaining students study Biotechnology. Out of the total number of female students in the college, 35% study Computer Science, 5% study Civil, 20% study Electrical and 15% Study Mechanical. There are 75 female students in Biotechnology.

66. The number of male students in Biotechnology is what percent more than the number of female students studying in the same course?

1) $35\frac{1}{2}$ 2) $37\frac{1}{6}$ 3) $33\frac{1}{3}$
4) $35\frac{1}{8}$ 5) $34\frac{1}{6}$

67. What is the respective ratio between the male students in Computer Science and the number of female students studying in the same course?



1) 15 : 8 2) 13 : 9 3) 8 : 7
4) 10 : 9 5) 4 : 3

68. What is the difference between the total number of female students in Electrical and Mechanical together and total number of males studying in the same courses together?

1) 12 2) 19 3) 15
4) 11 5) 17

69. The total number of male students in Civil and Computer Science together is what percent of the total number of students (male and female) studying in these two courses together?

1) 66 2) 62.5 3) 64
4) 65 5) 60

70. What is the average number of students (male and female) in Mechanical and Biotechnology?

1) 132 2) 124 3) 134
4) 128 5) 138

Directions (Q.71 - 75): What approximate value will come in place of the question mark (?) in the following questions? (You are not expected to calculate the exact value.)

71. 465.84 + 764.86 – 211.99 = ?

1) 1100 2) 1080 3) 1000
4) 1020 5) 1060

72. 149.9% of 149.9 + 149.9 = ?

1) 375 2) 400 3) 350
4) 425 5) 450

73. $3001 \times 749 \div 1001 - 1399 = ?$

1) 650 2) 700 3) 950
4) 850 5) 1000

74. $\sqrt{2642} - \sqrt{1156} + \sqrt{459} = ?$

1) 50 2) 90 3) 40
4) 20 5) 30

75. $\frac{901}{29} \times \frac{91}{301} \div \frac{51}{599} = ?$

1) 140 2) 120 3) 60
4) 80 5) 110

76. A man sold a wristwatch for Rs.2,400 at a loss of twenty five percent. At what rate should he have sold the wrist-watch to earn a profit of twenty five percent?

1) Rs.3,600 2) Rs.4,000
3) Rs.3,500 4) Rs.3,800
5) None of these

77. The average of five numbers is 56. If the average of first four numbers is 54, what is the value of the fifth number?

1) 68 2) 72 3) 56
4) 64 5) None of these

78. If a number is added to seven-ninth of thirty five percent of 900, the value so obtained is 325. What is the number?

1) 60 2) 120 3) 90
4) 180 5) None of these

79. The ratio between the three angles of a quadrilateral is 1 : 4 : 5 respectively. The value of the fourth angle of the quadrilateral is 60°. What is the difference between the value of the largest and the smallest angles of the quadrilateral?

1) 120° 2) 90° 3) 110°
4) 100° 5) None of these

80. What least number should be subtracted from 1740, so that it will be completely divisible by 88?

1) 156 2) 68 3) 58
4) 146 5) None of these

Key

66-3	69-5	72-1	75-5	78-5
67-3	70-3	73-4	76-2	79-1
68-3	71-4	74-3	77-4	80-2.

Explanations

1. A ≤ R ≤ N = G ≥ T > S

Conclusions

I. A < S: Not True

II. A = S: Not True

(2-3):

C > R ≤ E = T

R < Y; U ≥ E

C > R < Y

Y > R ≤ E ≤ U

C > R ≤ E = T ≤ U

2. Conclusions

I. C > Y: Not True

II. U ≥ Y: Not True

3. Conclusions

I. U ≥ R: True

II. T ≤ U: True

(4 – 5):

P ≥ R = B ≤ S

C ≤ B > Z

P ≥ R = B > Z

Z < R = B ≤ S

C ≤ B ≤ S

4. Conclusions

I. Z = P: Not True

II. S ≤ Z: Not True

5. Conclusions

I. C < S: Not True II. C = S: Not True

C is either smaller than or equal to S. Therefore, either Conclusion I or Conclusion II follows.

6.

$L \xrightarrow{+3} O \xrightarrow{-5} J$

$F \xrightarrow{+3} I \xrightarrow{-5} D$

$R \xrightarrow{+3} U \xrightarrow{-5} P$

$I \xrightarrow{+3} L \xrightarrow{+2} N$

$C \xrightarrow{+3} F \xrightarrow{-5} A$

7.

$B \xrightarrow{+1} C \xrightarrow{+2} E \xrightarrow{+3} H \xrightarrow{+4} L \xrightarrow{+5} \boxed{Q}$

(8 – 10):

7th	G
6th	C
5th	D
4th	A
3rd	F
2nd	E
1st	B

8. G lives on the topmost floor.

9. C lives immediately above D's floor.

10. F, D. B and G live on odd numbered floor. C lives on even numbered floor.

(11 – 15):

Person	Pen	Car	Watch
Suman	Parker	Mica	Samay
Mrudula	Cello	City	Citizen
Amir	Lamy	Santro	Timex
Veena	Lexi	WagonR	Titan
Harsh	Pointer	Swift	Fastrack

11. Suman likes Samay watch.

12. Harsh likes Pointer pen.

13. Harsh likes Fastrack watch.

14. Harsh likes Swift car.

15. Veena likes Titan watch.

16. It is requested to send another type of letter. It implies that format and emphasis of different types of letters is different. Again, it is clearly mentioned to send an official letter rather than semi-official letter on this subject.

Therefore, it is possible to send different types of letters on the same subject.

17. Only assumption I is implicit in the statement. The details of passengers are required for booking the tickets.

18. Clearly, both the assumptions are implicit in the statement.

19. The date of birth of Yasir is February 29. It means he was born in a Leap Year.

From statement I:

Leap Year between 2005 and 2011 was 2008.

From statement II:

2012 - 4 = 2008 and 2008 was a Leap year.

20. From statement I:

Out of 42 students, 38 play both chess and cricket and the remaining four play only cricket. Therefore, no student plays only chess.

(21-25):

Q R T X U P W V S

Left ↑ ↑ ↑ ↑ ↑ ↑ ↑ ↑ ↑ Right

21. V sits seventh to the right of Q.

22. Q and S are seated at two extreme ends of the line.

23. Three persons - T, X and U - are seated between R and P.

24. T sits fifth to the left of V. Q sits fifth to the left of P. X sits fifth to the left of S.

25. Seventh from the left ⇒ W

Fifth from the right ⇒ U

P sits exactly between U and W.

(26 – 30):

Day	Person	City
Monday	R	New York
Tuesday	M	Bangkok
Wednesday	S	Tokyo
Thursday	O	Paris
Friday	P	Seoul
Saturday	N	Madrid
Sunday	Q	London

26. O attended Seminar on Thursday and Thursday – 1 = Wednesday.

N attended Seminar on Saturday and Saturday – 1 = Friday.

Q attended Seminar on Sunday and Sunday – 1 = Saturday.

S attended Seminar on Wednesday and Wednesday – 1 =Tuesday.

M attended Seminar on Tuesday and Tuesday + 2 = Thursday.

27. N attended Seminar in Madrid on Saturday.

28. P attended Seminar in Seoul on Friday.

29. The combination Thursday - O - Paris is correct.

30. R attended Seminar in New York on Monday.

M attended Seminar exactly between R and S.

P attended Seminar in Seoul on Friday.

31. The inference is definitely false. An example cannot support the inference.


32. The inference seems to be false as the use of term 'most' makes the inference doubtful. But the first part talks about the same.

33. Clearly, the inference is definitely true.

34. The advice is meant for all who are associated with business. Therefore, the inference is probably true.

35. In the passage it is mentioned that the author saw the film 'The wizard Oz' three times. It does not imply that he watches most movies more than twice.

36.



I. ✔ ✕ II. ✕ ✔

Either I or II follows.

(మిగతా వివరణలు రేపటి పేజీల్లో)

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT





షష్ష్... సీల్స్ గుర్తుపట్టేస్తాయ్!

'చిన్నీ...' అంటూ అమ్మ మనల్ని పిలిచిందనుకోండి. అది అమ్మ గొంతని మనకు అర్థమైపోతుంది. అలానే మన బంధువులు, చుట్టుపక్కల వారు ఎవరు మాట్లాడినా ఆ గొంతు ఎవరిదో మనం గుర్తుపట్టేస్తాం. ఇది మన మనుషులకు మాత్రమే తెలిసిన విద్య అనుకుంటే పప్పులో కాలేసినట్లేనండోయ్. ఎందుకంటే ఈ పనిని ఓ రకం సీల్‌లు కూడా అవలీలగా చేసేస్తాయట. ఈ మధ్యే పరిశోధనల్లో ఈ గమ్మత్తైన సంగతి తెలిసింది.

❖ సముద్రాల్లో జీవించే సీల్ జలచరాలు తెలుసుగా? వాటిల్లో ఎలిఫెంట్ సీళ్లు అని ఓ రకానివి ఉన్నాయి. వీటిలో మగవాటి ముఖానికి ఏనుగు తొండంలాంటి చిన్న నిర్మాణం ఉండటంతోనే వీటికా పేరు.

❖ సముద్ర తీరాల్లో ఇవి వందల సంఖ్యలో మందలుగా జీవిస్తుంటాయి.

❖ మనం మన చుట్టుపక్కల వారితో ఎలాగైతే కలసిమెలసి ఉంటామో అలాగే ఒకే మందలో ఉన్నవన్నీ ఎంతో కలుపుగోలుగా ఉంటాయి.

❖ ఇంకా విచిత్రం ఏమిటంటే ఒక దాని గొంతును మరొకటి చక్కగా గుర్తుపట్టేస్తుంది. వచ్చిన శబ్దాన్ని బట్టి అది ఏ సీల్ చేసిన శబ్దమో కూడా మిగిలిన వాటికి తెలిసిపోతుందట. ఆ ధ్వనిని బట్టి అది ఏం చెప్పాలనుకుంటుందో కూడా అర్థం చేసుకుంటుందట.

❖ ఇక పిల్ల సీళ్లు కూడా వీటి శబ్దాల్ని అనుకరిస్తూ ఒక్కో భావానికీ ఒక్కో రకం శబ్దం చేయటం నేర్చేసుకుంటాయి.

❖ శాస్త్రవేత్తలు ఇవి చేసే ధ్వనులు, వాటికి పక్కవి ఎలా ప్రతిస్పందిస్తున్నాయనే విషయాల్ని రికార్డు చేశారు. దానిపై బోలెడు పరిశోధనలు చేసేసి ఈ చిత్రమైన విషయాల్ని బయటపెట్టారు.

మీకు తెలుసా?

- సీళ్లన్నింటిలో ఎలిఫెంట్ సీళ్లే పెద్దవి. వీటిలో సదరన్, నార్తర్న్ సీళ్లని మళ్లీ రెండు రకాలు.
- ఇవి మగవి 20 అడుగుల వరకు పొడవు, నాలుగు వేల కేజీలకుపైగా బరువు పెరుగుతాయి. అంటే మనిషికంటే చాలా పెద్దవన్నమాట.
- 20 ఏళ్లకు పైగా బతుకుతాయివి.
- మందకి కొన్ని మగ సీళ్లు నాయకత్వం వహిస్తాయి.
- వీటి జత సీళ్ల కోసం మగవాటి మధ్యలో పెద్ద యుద్ధాలే జరుగుతాయి.

ఏదీ అంతిమ విజయం కాదు, తదుపరి ఆశయం, లక్ష్యం ఎప్పుడూ ఉండాలి, వాటి సాధన కోసమే కష్టించాలి

– అబ్రహం లింకన్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Pure = శుద్ధమైన
- మక్కువ = ఇష్టం

నవ్వుల జల్లులు!



తండ్రి: ఎప్పుడూ నిద్రేమిట్రా నీకు?

రవి: మీరే కదా నాన్నా! కలలు కనాలి, వాటిని సాధించాలని చెప్పారు!

- వాడపర్తి నవచరణ రాయుడు, గొల్లలవలస



తండ్రి: వాసూ! ప్రోగ్రెస్ కార్డు నాకు చూపించలేదేం?

వాసు: ఆందోళన కలిగించే విషయాలేమీ మీకు తెలియనివ్వకూడదని డాక్టరుగారు అమ్మకు చెబుతుంటే విన్నా డాడీ!

- పి.వి. రమణకుమార్, చిలకలూరిపేట

ఒకే ప్రశ్న



'ఫాదర్ ఆఫ్ ఆయుర్వేద' అని ఎవరిని అంటారు?

గణ గణ గణ

ఏంటీ గంట మోత అనకండేం. ఎందుకంటే ఈ గంటకీ మోత మోగేటంత చరిత్ర ఉందండోయ్! అదేంటో తెలుసుకోవాలంటే తెచ్చేసుకోండి..



బాలభారతం

ఆగస్టు సంచిక

bb@ramojifoundation.org

Cell: 80085 51844

గబగబా అనండి!

- SANJEEV'S SIXTH SHEEP IS SICK
- DOUBLE BUBBLE GUM, BUBBLES DOUBLE.

చిలిపి ప్రశ్న



వినయ్ టూవీలర్‌లో పెట్రోల్ లేకపోయినా వేగంగా వెళుతున్నాడెలా?

- సీహెచ్‌వీవీఎస్ మూర్తి, పాల్వంచ

భాషకూ సంగీతానికీ సంబంధం ఉందా?



ప్రశ్న: **మనం మాట్లాడే భాషకు, సంగీతానికి ఏదైనా సంబంధం ఉందా?**

- కె. లావణ్య, కూచిపూడి



జవాబు: శాస్త్రజ్ఞుల్లో చాలా మంది భాషకు, సంగీతానికి అవినాభావ సంబంధం ఉందని నిర్ధారణకు వచ్చారు. మానవులకు సంగీతానికి స్వాభావికమైన అభినివేశం లేకపోతే వారు మాట్లాడే మాటల్లో శ్రావ్యత, స్వర మాధుర్యం ఉండేవి కావు. ఆ స్వర మాధుర్యమే లేకుంటే మాట్లాడే మాటలు రోబోల నుంచి వెలువడే మాటల్లా, కేవలం శబ్దాల్లా మాత్రమే ఉండేవి. అవి వారి మనోభావాలు, ఆవేశం, సంతోషం, దుఃఖాల్ని వ్యక్తీకరించ లేకపోయేవి.


మానవుల నోటి నుంచి వెలువడే ప్రతి మాటలో ఉదాత్తమైన ఉచ్చారణ, విరామం, స్వర స్థాయి, శ్రుతి ఉంటాయి. మాటలకు సంబంధించిన ఈ ధర్మాలన్నింటినీ కలిపి భాషా శాస్త్రవేత్తలు స్వర జ్ఞానం అంటారు. కాబట్టి మానవులు మాట్లాడే మాటలకు ఉండే ఈ స్వర జ్ఞానం సంగీతంలోని స్వరాలకు దగ్గరగా ఉంటుందని, దాంతో వారి మాటలు వారి మనసులోని భావాల్ని తెలుపుతూ లయబద్ధంగా ఉంటాయని శాస్త్రజ్ఞుల భావన. 'కొందరు మాట్లాడితే వీణ మీటినట్లుంటుంది' అనే వ్యక్తీకరణను మనం వింటుంటాం. ఇప్పటి వరకు జరిగిన అధ్యయనంలో ప్రపంచంలోని ప్రతి సంస్కృతికి సంబంధించిన భాషను మాట్లాడే మాటల్లో సంగీతపు ఛాయలు లేకుండా లేవు.

- ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్


సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

	4	3	7		5			
		5	2		1		4	
	6	2			4	8		
						4	8	
	8			7			3	
	5	9						
		6	9			5	7	
	7		4		2	1		
			6		7	9	2	



మొత్తం ఎన్ని?



ఇక్కడున్న బొమ్మలో మొత్తం ఎన్ని చతురస్రాలు ఉన్నాయో లెక్కకట్టగలరా?

బొమ్మలో ఉన్నవే

బొమ్మలో W ఆంగ్ల అక్షరంతో మొదలయ్యే అంశాలున్నాయి. అవేంటో పట్టుకుని గడుల్లో రాయగలరా?



సుడోకు:

1	4	3	7	8	5	6	9	2
8	9	5	2	6	1	3	4	7
7	6	2	3	9	4	8	5	1
6	3	7	1	2	9	4	8	5
4	8	1	5	7	6	2	3	9
2	5	9	8	4	3	7	1	6
3	2	6	9	1	8	5	7	4
9	7	8	4	5	2	1	6	3
5	1	4	6	3	7	9	2	8

జవాబులు: **బొమ్మలో ఉన్నవే:** Well. Wheel, Whale, Wolf, Web, Watermelon, Walrus, Wall **ఒకే ప్రశ్న:** ధన్వంతరి **చిలిపి ప్రశ్న:** టూవీలర్ అంటే సైకిల్ కాబట్టి! **మొత్తం ఎన్ని:** 16

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

జిల్లాలో పంచాయతీ వనరుల కేంద్రం

భవన నిర్మాణ పనులు ప్రారంభించిన మంత్రి


భవన నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న మంత్రి జోగురామన్న

ఆదిలాబాద్ పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల విధులు, నిధులు, కొత్త పథకాలపై అవగాహన ఇతరత్రా కార్యక్రమాలపై ఇక గ్రామ, మండల ప్రజాప్రతినిధులు హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేదు. గ్రామ వార్డు సభ్యుడి మొదలు సర్పంచి, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఇతరత్ర ప్రజాప్రతినిధుల కోసం జిల్లాకు పంచాయతీ వనరుల కేంద్రం మంజూరైంది. ఆదిలాబాద్‌లోని జడ్పీ కార్యాలయ ఆవరణలో రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించే భవన నిర్మాణ పనులను మంత్రి జోగు రామన్న మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీ అధ్యక్షురాలు శోభారాణి, జడ్పీ సీఈఓ జితేందర్‌రెడ్డి, ఆదిలాబాద్, ఇచ్చోడ మార్కెట్ అధ్యక్షులు రాజన్న, ఆడె శీల, తెరాస నాయకులు తులశ్రీనివాస్, కేశవ్‌గిత్తే తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పదస్థితిలో రైతు మృతి

బేల: బేల మండల కేంద్రానికి చెందిన ఓ రైతు అనుమానాస్పద స్థితిలో మృతి చెందారని పోలీసులు తెలిపారు. ఎస్సై కోలనరేష్ వివరాల ప్రకారం.. రైతు ఉత్తమ్‌కాంబ్లే(45) సోమవారం ఉదయం విద్యుత్తు ఉపకేంద్రం సమీపంలోని తన పొలంలో ఎడ్లను మేపడానికి తీసుకెళ్లారు. సాయంత్రం ఇంటికి తిరిగి రావల్సిన ఆయన చీకటి పడిన జాడ లేదు. వెంట తీసుకెళ్లిన రెండు ఎడ్లు మాత్రమే వచ్చాయి. తీవ్ర ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల వారు గాలించారు. రాత్రి పొలంలో గొంతు, తల పై తీవ్ర గాయాలతో మృతి చెంది కనిపించారు. ఈ విషయాన్ని పోలీసులు, అటవీశాఖ అధికారులకు సమాచారం అందించగా వారు ఘటనా స్థలానికి చేరుకుని ఆరా తీశారు. మంగళవారం మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించారు. తన తండ్రి అటవీ జంతువు దాడిలోనా? లేదా ఎవరైనా హత్యచేశారా? అని విచారించి నిర్ధారించాలంటూ కొడుకు దమ్మపాల్‌కాంబ్లే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

పశువులను తరలిస్తున్న లారీ పట్టివేత

వెంబడించి పట్టుకున్న సైనికులు ● త్రుటిలో తప్పిన ప్రమాదం

జైనథ్: మహారాష్ట్ర నుంచి అక్రమంగా తరలిస్తున్న పశువుల లారీని వెంబడించి ఆర్మీ జవానులు పట్టుకున్నారు. ఈ ఘటన జైనథ్ మండలం పిప్పర్‌వాడ టోల్ ప్లాజా వద్ద మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్ర నుంచి ఆదిలాబాద్‌కు జాతీయ రహదారి మీదుగా అక్రమంగా పశువులను కుక్కి మూడు వాహనాల్లో తరలిస్తున్నారు. ఈ క్రమంలో మండలంలోని పిప్పర్‌వాడ టోల్‌ప్లాజా వద్దకు చేరుకోగానే డ్రైవర్లు లారీని ఆపకుండా డ్రమ్ములను ఢీకొంటూ వెళ్లారు. రహదారిపై వేగంతో లారీలు దూసుకెళ్లడంతో వాహనదారులు భయభ్రాంతులకు గురయ్యారని, త్రుటిలో ప్రమాదం తప్పిందని గ్రామస్థులు పేర్కొన్నారు. అదే సమయంలో మహారాష్ట్ర నుంచి హైదరాబాద్ వైపునకు వెళ్తున్న ఆర్మీ జవానులు గమనించి లారీలను వెంబడించారని తెలిపారు. తుపాకులు ఎక్కుపెట్టి ఎంహెచ్ 36 ఎఫ్ 3128 అనే టారాస్‌ను పట్టుకున్నారని, మిగతా రెండు పశువుల వాహనాలు తప్పించుకున్నాయన్నారు. ఈ లారీలో సుమారు 50 వరకు పశువులు ఉన్నాయని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న జైనథ్ సీఐ శ్రీనివాస్, ఎస్సై పుల్లయ్య అక్కడికి చేరుకోవడంతో లారీని అప్పజెప్పామని తెలిపారు. మహారాష్ట్ర సీఐ ఖాన్ పోలీసు సిబ్బందితో టోల్‌ప్లాజాకు చేరుకొని వాహనాలను తీసుకెళ్తామని పేర్కొనగా వారించామని గ్రామస్థులు తెలిపారు. ఎస్సైని సమాచారం కోరగా డ్రైవరు పరారయ్యారని, రాతి అయ్యిందని తర్వాత వివరాలు వెల్లడిస్తామని సమాధానమిచ్చారు.

సేవలకు పురస్కారం


పురస్కారం అందుకుంటున్న నాగభూషణం

ఆదిలాబాద్ సాంస్కృతికం: ఉమ్మడి జిల్లాలో హిందూ ధర్మ ప్రచారానికి విస్తృతంగా కృషి చేసినందుకు మంగళవారం చిత్తూరు జిల్లా తిరుమలలో తితిదే ఆధ్వర్యంలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ సమితి(హెచ్‌డీపీపీ) ప్రధాన కార్యదర్శి మంచాల నాగభూషణం ఉత్తమ సేవ పురస్కారాన్ని అందుకున్నారు. శుభప్రదం, భగవద్గీత, తదితర హిందూ ప్రచార కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల్లో ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించడంలో సమితి అధ్యక్షుడు రాజారాం, బాశెట్టి చంద్రగుప్తా, పల్లెల మనోహర్(లక్సెట్టిపేట), గొల్లపెల్లి సత్యనారాయణ, రాజేశంగౌడ్(మందమర్రి), కె.శకుంతల(దండెపల్లి) విశేష కృషి చేశారని పురస్కార గ్రహీత 'న్యూస్‌టుడే'తో పేర్కొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: వ్యాపారాభివృద్ధికి శ్రీ మహావిష్ణువును ఎలా పూజించాలి?, ఇంట్లో దైవశక్తి పెరిగి శుభాలు జరగడానికి పాటించాల్సిన నియమాలు?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: బృందావనం (రాజేంద్రప్రసాద్, రమ్యకృష్ణ).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': మసాలా వంటలు 'చికెన్ పన్నీర్ క్రీ', 'ప్రాన్స్–65', కారం కారంగా 'పెప్పర్‌ఫిష్', చెఫ్స్ స్పెషల్ 'రాజస్థానిమటన్‌క్రీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 నా షో నా ఇష్టం
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా.10:30, 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా.8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.09:00, 10:30, మ.3:00, రా.09:00)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ.9:30, సా.4:00)
- ★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ.10:00)
- ★ విహారి (మ.12:00, సా.6:30, రా.10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ (మ.1:30)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (మ.2:00, రా.7:00)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (మ.2:30, రా.09:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొరకని దొంగ (కృష్ణ, రజని), 10-00: మార్నింగ్ షో: ఏది నిజం? (నాగభూషణం, జానకి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: వీడెవడండీ బాబు! (మోహన్‌బాబు శిల్పాశెట్టి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: దెయ్యాలమేడ (కార్తీక్, అంబిక), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: శభాష్ సూరి(ఎన్టీఆర్, కృష్ణకుమారి), 10-00 సెకండ్ షో: దొంగ కోళ్ళు (రాజేంద్రప్రసాద్, సుమలత).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - మష్రూమ్ మసాలా గారెలు, జొన్న గోంగూర పులిహోర, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – మిల్లెట్ సాసేజ్ బ్రాత్, లీఫీ అండ్ వెజ్జి రెడ్ రైస్, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – హెల్తీ పౌడర్ విత్ బనానా, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – మ్యాంగో సలాడ్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - పెసర కట్టు, బెండకాయ వేపుడు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - గోవన్ సోరక్ క్రీ - గోవన్ క్యూసైన్, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – మాక్రోనీ చీజ్ బాల్స్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - ఫిష్ కలీయ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఫ్రైడ్ బట్టర్ చికెన్, మ.1.00: వావ్ ఏమి రుచి (స్క్యూవర్స్ స్పెషల్) – మస్టర్డ్ చికెన్ స్క్యూవర్స్, మమోడీప్ మస్టర్డ్ వెజిటబుల్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - తోటకూర గారెలు, మ.1.45: ట్రెండీ ట్రీట్స్, మ.2.30: చోటా చెఫ్ – స్ప్రింగ్ ఆనియన్ స్వీట్ కార్న్ పిజ్జా, సా.5.15: స్నాక్స్ – వంకాయ పకోడీ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయం, చోడవరం, విశాఖ జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30తీర్థయాత్ర: శ్రీ సరస్వతి ఆలయం, అనంత సాగరం, మెదక్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

అన్నదాతలో...
రేపు ఉదయం 6.30 గం.లకు.
1. మామిడిలో కాండంతొలిచే పురుగు - సమగ్ర నివారణ
2. పార్థీనియం కలుపు - సమగ్ర నివారణ
3. బంతి సాగులో మెలకువలు
ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు.



జైకిసాన్‌లో...
నేటి సాయంత్రం 6.30 గంటలకు.
తెలంగాణ
1. సేంద్రియ విధానంలో పత్తి సాగు లాభదాయకంగా ఉందంటున్న పాచంపల్లి రైతులు
2. వేధిస్తున్న ఉద్యానాధికారుల కొరత సాగు సూచనలు లేక ఓరుగల్లు రైతుల పాట్లు
జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

బెట్టలో మొక్కజొన్న సంరక్షణ


ఎండిపోతున్న మొక్కజొన్న

వర్షాభావ పరిస్థితులు ఏర్పడినందున మొక్కజొన్న ఎండుతోంది. పలు రకాల వ్యాధులు సోకుతున్నాయి. మొక్కజొన్న సంరక్షణకు పాటించాల్సిన మెలకువలను మండల వ్యవసాయ అధికారి మాలతి సూచించారు.

వర్షాభావం వల్ల తేలిక నేలల్లో విత్తిన మొక్కజొన్న చేలలో ఆకులు ముడుచుకుంటున్నాయి. మొక్కలను కాపాడేందుకు.. లీటరు నీటికి 5 గ్రా. మల్టి-'కె' గానీ 20 గ్రాముల యూరియా గానీ కలిపి పిచికారి చేసుకోవాలి. దీంతో మొక్కజొన్న బెట్టను కొంతవరకు తట్టుకోగలుగుతుంది. ఈ విధానంతో కొన్ని రోజుల వరకు వర్షాభావ పరిస్థితులను అధిగమించే అవకాశం ఉంది.

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో మొక్కజొన్నను కాండంతొలిచే పురుగు ఆశిస్తుంది. దీంతో పంట నష్టపోయే ప్రమాదం ఉంది. వీటి పిల్లపురుగులు ఆకుల పైనుండే పత్రహరితాన్ని తింటాయి. తర్వాత ముడుచుకుని ఉన్న ఆకు ద్వారా కాండంలోపలికి చేరతాయి. ఈ ఆకులు విచ్చుకున్న తర్వాత పొడవాటి చిల్లులు లేదా చిన్న రంధ్రాలు ఆకులపై ఏర్పడతాయి. ఈ పురుగులు పెద్దవై పెరిగే అంకురాన్ని తినడం వల్ల మొగి ఎండిపోతుంది. దీని నివారణకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు ఎకరాకు 3 కిలోల చొప్పున మొక్కల సుడిలో వేయాలి లేదా మోనోక్రోటోఫాస్ ఎకరాకు 320 మి.లీ., 200 లీటర్ల నీటిలో కలిపి పైరుపై పిచికారి చేయాలి. – న్యూస్‌టుడే, శివ్వంపేట

పశుపోషణలో పచ్చిమేతల ప్రాధాన్యం

రోజుకు ఒక పాడి పశువుకు 30-40 కిలోలు, సంవత్సరానికి 11-13 మెట్రిక్ టన్నుల పచ్చిమేత అవసరమవుతుంది. నీటి వసతిగల ఎకరా భూమిలో పండించిన పచ్చిమేత 5-6 పశువుల పోషణకు సరిపోతుంది. పశుగ్రాసాలను సాగు చేయడం వలన సంవత్సరం పొడవునా పచ్చిమేత లభ్యమవడమే కాక దాణా ఖర్చు గణనీయంగా తగ్గుతుందని పశువైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు.

పాల ఉత్పత్తి సామర్థ్యం.. జన్యుపరంగా మేలైన జాతితో పాటు 60 శాతం వరకు మేపుపై ఆధారపడి ఉంటుంది. పోషక విలువలతో కూడిన పశుగ్రాసాన్ని పశువుకు అందిస్తే అధిక పాల దిగుబడులు వస్తాయనిపొందవచ్చునని చెప్పారు.

పచ్చిమేత ప్రాముఖ్యత: పశుగ్రాసాల్లో పశువుకు కావలసిన విటమిన్-ఎ, విటమిన్-ఇ, కాల్షియం, భాస్వరం లాంటి ఖనిజ లవణాలు, కొవ్వు పదార్థాలు, పిండి పదార్థాలు, మాంసకృత్తులు సమృద్ధిగా లభ్యమవుతాయి. పశువులకు మంచి పోషక విలువలు కలిగిన పశుగ్రాసాలను మేపటం వలన వ్యాధి నిరోధక శక్తి పెంపొంది ఆరోగ్యంగా ఉంటూ వ్యాధుల బారిన పడవు. పాల ఉత్పత్తి 20-25 శాతం వరకు పెరుగుతుంది. దీంతో రైతుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయి. పునరుత్పత్తి సామర్థ్యం సక్రమంగా ఉంటుంది. పశువులు సకాలంలో ఎదకు వచ్చి చూలు కడతాయి. ఈతల మధ్య వ్యవధి తగ్గుతుంది. సంవత్సరానికి ఒక లేగదూడ, 10 నెలలు పాలు పొందే అవకాశముంటుంది. ఈనిన పశువులు 90 రోజులలో ఎదకు వచ్చి చూడి కడతాయి. లేగదూడలు రోజుకు 500 గ్రాముల చొప్పున బరువు పెరుగుతాయి. పడ్డలు, పెయ్యలు త్వరగా పెరిగి ఎదకు వచ్చి చూలు కడతాయి. పశువులు ఆరోగ్యంగా, బలిష్టంగా ఉండి చక్కటి పని సామర్థ్యం కలిగి ఉంటాయి.

పచ్చిమేత రకాలు

ధాన్యపు జాతి: జొన్న, సజ్జ, మొక్కజొన్న, హైబ్రిడ్ నేపియర్, పారాగడ్డి, ఏపీబీయన్-1, ఏపీబీయన్-2, కో-3, కో-4.

కాయజాతి: పిల్లిపెసర, జనుము, అలసంద, లూసర్న్, బర్సీమ్, హెడ్జ్‌లూసర్న్, సిరాట్రో, స్టైలోలు ప్రధానమైనవి.

పశుగ్రాసంగా ఉపయోగపడే చెట్లు: సుబాబుల్, ఆవిశ, దిరిసెన, రావి, మర్రి, నల్లతుమ్మ మొదలైనవి. ఈ చెట్ల ఆకులు పశువులకు పుష్టికరమైన ఆహారం సమకూరుస్తాయి. పచ్చిమేత కొరతగా ఉన్నప్పుడు ఆకులను ఎండుమేతలో కలిపి పెడితే పాల దిగుబడి తగ్గదు.

నిల్వ చేసుకోవడం: పచ్చిమేతను ఎండపెట్టి కుప్ప వేసుకొని నిల్వ చేసుకోవచ్చు. పాతర వేసి మాగుడు గడ్డిగా నిల్వ చేసుకోవచ్చు.

పచ్చిమేతల సాగు: పశుగ్రాసాల్ని వర్షాకాలంలో అనువైన సమయంలో పెద్దఎత్తున సాగు చేసి 'హే'రూపంలో గాని, సైలేజి రూపంలో గాని నిల్వ చేసుకుని పశుగ్రాసం కొరత సమయంలో వాడుకునే వీలుంటుంది.

పచ్చిమేత వాడే విధానం: పచ్చిమేతను చాఫ్‌కట్టర్‌తో గాని కొడవలితో గాని 1 అంగుళం సైజు ముక్కలుగా కత్తిరించి మేపాలి. ముక్కలు చేసిన పశుగ్రాసాన్ని పశువులు ఇష్టంగా, పూర్తిగా తింటాయి. వృధా కాదు. పచ్చిమేతలో భాగంగా ధాన్యపుజాతి గ్రాసాల్ని కలిపి మేపితే పాల దిగుబడులు పెరుగుతాయి.

జాగ్రత్తలు: విత్తిన 15 రోజుల్లోపు జొన్నజాతి పశుగ్రాసాలను, వాడిపోయిన, పూర్తిగా ఎదగని లేత గడ్డిని పశువులకు మేపకూడదు. ఈ గ్రాసాన్ని తిన్న పశువులు నోటి, ముక్కు నుండి స్రావాలతో, అపస్మారక స్థితిలోకి పోయి చనిపోతాయి.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT



జడ్పీలో జాతీయజెండా ఎగురవేసి నవభారత నిర్మాణం కోసం ప్రతిజ్ఞ చేస్తున్న జడ్పీఅధ్యక్షురాలు శోభారాణి, మంత్రి జోగురామన్న, ఎంపీ గోడం నగేష్, జడ్పీ సీఈవో జితేందర్‌రెడ్డి తదితరులు

నవభారత నిర్మాణం కోసం ప్రతిజ్ఞ

ఆదిలాబాద్ పట్టణం, న్యూస్‌టుడే: నవభారత నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కలసి నడుద్దామంటూ జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతినబూనారు. స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జడ్పీ కార్యాలయంలో అధ్యక్షురాలు శోభారాణి జాతీయజెండాను ఆవిష్కరించారు. ఎంపీ గోడం నగేష్ నవభారత నిర్మాణం కోసం అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. 1942 సంవత్సరంలో క్విట్ ఇండియా ఉద్యమం కోసం స్వాతంత్ర్య సమరయోధులు ప్రతిజ్ఞ చేసి 1947లో స్వాతంత్ర్యం సాధించుకున్నట్లే 2022 నాటికి నవ భారత నిర్మాణం కోసం అందరూ కలసి రావాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛభారత్ నిర్మాణానికి పేదరికం లేని, అవినీతి, ఉగ్రవాద, మతోన్మాద, కులరహిత భారతదేశం కోసం చేయి చేయి కలిపి ఆత్మసాక్షిగా కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో మంత్రి జోగు రామన్న, జడ్పీ సీఈవో జితేందర్‌రెడ్డి, మహిళా శిశు సంక్షేమ నిర్వాహకురాలు కస్తాల ప్రేమల, జడ్పీటీసీ సభ్యులు అశోక్, కేశవ్‌గిత్తే, తెరాస నాయకులు మంచికట్ల ఆశమ్మ, యూనిస్‌అక్బానీ తదితరులు పాల్గొన్నారు.

తొలి శుద్ధజల సరఫరా ఆలయంగా 'అడెల్లి'

దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



శుద్ధజల పథకాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

సారంగాపూర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో శుద్ధజలం అందించే తొలి దేవాలయంగా అడెల్లి మహాపోచమ్మ చరిత్రలో నిలిచి పోనుందని దేవదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం అడెల్లి మహాపోచమ్మ ఆలయం వద్ద భక్తుల కోసం మిషన్ భగీరథలో భాగంగా గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖ ఆధ్వర్యంలో రూ.16 లక్షలతో 2 లక్షల లీటర్ల సామర్థ్యతో నిర్మించిన శుద్ధజల నీటి నిల్వనిధి(సంపు)ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అడెల్లి ఆలయం వద్ద తాగునీటి సమస్య శాశ్వతంగా తీరిందన్నారు. వచ్చే ఏడాది నుంచి గోదావరి నీరే పోచమ్మ తల్లి చెంతకు రానుందని పేర్కొన్నారు. దేవదాయశాఖలో నిధులు పుష్కలంగా ఉన్నాయని గతేడాది సీఎం కేసీఆర్ రూ.50 కోట్లు కేటాయిస్తే కేవలం రూ.25 కోట్లు మాత్రమే ఖర్చయ్యాని తెలిపారు. ఆలయాల వద్ద అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేస్తే గుత్తేదారులకు నిర్ణీత సమయంలోనే డబ్బుల చెల్లింపులు చేయిస్తామని చెప్పారు. నిర్మల్ జిల్లాలో 350 ఆలయాలకు పునరుద్ధరణ పనులు చేపట్టామన్నారు. గృహనిర్మాణ సంస్థలో సైతం నిధులు పుష్కలంగా వున్న ఇళ్ళ నిర్మాణం చేపట్టడానికి ఎవరూ ముందుకు రాకపోవడంపై ఆయన విచారం వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 71 ఏళ్లు గడిచిందని తెలంగాణ ప్రజలు మాత్రం ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుతోనే స్వాతంత్రులయ్యారని ఆయన చమత్కరించారు. ఆంధ్ర పాలనలో ఈ ప్రాంతం పూర్తిగా వెనకబడి పోయిందని మూడేళ్ల నుంచే అభివృద్ధి పథంలో రాష్ట్రం ముందుకు పోతున్న సంగతిని గుర్తు చేశారు. అడెల్లి ఆలయ అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేస్తామని స్వాగత తోరణం, కోనేరు ఆధునీకరణ, రాజగోపురం నిర్మాణ పనుల్లో వేగాన్ని పెంచాలని అధికారులకు సూచించారు. మరో 20 మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు తక్షణం మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. అటవీశాఖ అభ్యాంతరాలు వీగిపోయాయని త్వరలో బోథ్-అడెల్లి రహదారి పనులు ప్రారంభమవుతాయని ఆశభావం వ్యక్తం చేశారు. సంపు నిర్మాణ పునులు వేగవంతంగా పూర్తిచేసిన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. అనంతరం ఆలయ పరిసరాల్లో మొక్కలు నాటారు. అంతకు ముందు సతీమణి విజయలక్ష్మితో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పోచమ్మను దర్శించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచి దేవిశంకర్, ఎంపీటీసీ కొత్తూర్ ఎర్రవ్వ, జడ్పీటీసీ రొడ్డ సునిత, నిర్మల్ పురపాలక అధ్యక్షుడు గణేష్‌చక్రవర్తి, ఆలయ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ ఛైర్మన్ రాజ్‌మహ్మద్, ఎఫ్ఏసీఎస్ ఛైర్మన్ రాంకిషన్‌రెడ్డి, పారిశ్రామికవేత్త మురళీధర్‌రెడ్డి, దేవదాయ, ధర్మదాయ డివిజన్ ఇన్‌స్పెక్టర్ రవికిషన్, ఆలయ ఈవో నారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ జిల్లా ఇంజనీరింగ్ అధికారి దేవేందర్‌రెడ్డి,డీఈ శ్రీనివాస్, తహసీల్దార్ శ్యాంసుందర్, ఎంపీడీవో గంగాధర్, నాయకులు జీవన్‌రావు, మారుతి, మాధవరావు, రాజేశ్వర్, రాంరెడ్డి, నారాయణరెడ్డి, మల్లేష్, నర్సారెడ్డి, విద్యార్థులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కులాయి ద్వారా శుద్ధజలాన్ని విడుదల చేస్తున్న మంత్రి ఐకేరెడ్డి



కైలాష్‌టేకిడి వద్ద సంప్రదాయ గీతాలు పాడుతూ నృత్యాలు చేస్తున్న యువతులు, మహిళలు



గోధుమల బుట్టలతో బంజారా యువతులు

కైలాష్ టేకిడిలో ఘనంగా తీజ్ వేడుకలు

రెండువేల మందికి పైగా పాల్గొన్న బంజార మహిళలు

బోథ్, న్యూస్‌టుడే: బోథ్ మండలం నిగిని పంచాయతీలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కైలాష్‌టేకిడి ఆలయం వద్ద మంగళవారం తీజ్ వేడుకలను లింబాజీ మహారాజ్ ఆధ్వర్యంలో బంజారా సమాజ్ వారు ఘనంగా నిర్వహించారు. ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలతో పాటు మహారాష్ట్ర నుంచి రెండువేల మందికి పైగా బంజారా యువతులు, మహిళలు వేడుకల్లో పాల్గొన్నారు. తొమ్మిది రోజుల క్రితం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బుట్టలో పెంచిన గోధుమలకు ప్రత్యేక పూజలు చేశారు. సాంప్రదాయ గీతాలు, డోల్ మధ్య నృత్యాలు చేశారు. ఏటా ఆయా గ్రామాల నుంచి బంజారాలు ఇక్కడకు వచ్చి సామూహికంగా తీజ్ ఉత్సవాలను జరుపుకొంటామని వారు పేర్కొన్నారు. పూజల అనంతరం గోధుమల బుట్టలను స్థానిక వాగులో నిమజ్జనం చేశారు. కైలాష్ టేకిడి ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నిగిని మాజీ సర్పంచులు జాదవ్ బద్రునాయక్, రాఠోడ్ రామారావ్, ఆలయ కమిటీ సభ్యులు రొడ్యానాయక్, లింగన్నపటేల్, ఎమ్.శంకర్, మేన్‌సింగ్, లింబాద్రి, నరెందర్‌రావ్, తదితరులు పాల్గొన్నారు.

భారీ త్రివర్ణ పతాకంతో ప్రదర్శన

ఆదిలాబాద్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: వర్తక, వాణిజ్య, వ్యాపారుల సంఘం(సీఓసీ) ఆధ్వర్యంలో మంగళవారం పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక దేవిచంద్ కూడలిలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు జగదీశ్ అగ్రవాల్ జాతీయ జెండా ఎగురవేశారు. అంతకుముందు అంబేడ్కర్, గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 70 ఏళ్లు గడిచిన సందర్భంగా ఆ సంఘం నాయకులు 70 మీటర్ల పొడవు ఉన్న త్రివర్ణ పతాకాన్ని చేతబట్టి దేశభక్తి గీతాలు ఆలపిస్తూ పట్టణ పురవీధుల్లో ప్రదర్శించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు చంద్రశేఖర్ వైద్య, ఎం.మహేందర్, బి.గజేందర్, కందుల రవీందర్, వెంకట్‌రెడ్డి, మతీన్, అంజద్, యూసుఫ్, గంద్రత్ సంతోష్, మహాజన్ రాజు, కిరాణ సంఘం అధ్యక్షుడు బండారి వామన్, సందీప్ అగ్రవాల్ తదితరులు పాల్గొన్నారు.



భారీ త్రివర్ణ పతాకంతో వర్తక, వాణిజ్య, వ్యాపారుల సంఘం నాయకుల ర్యాలీ



జొన్నలను జాతీయ జెండా నమూనాలో అద్దంపై అతికించిన దృశ్యం.. చిత్రంలో కొల్లూరి రమేశ్



జొన్నలతో తయారు చేసిన అంబేడ్కర్ చిత్రం

జొన్నలతో జాతీయ జెండా, అంబేడ్కర్ చిత్రం

దండేపల్లి, న్యూస్‌టుడే: జొన్నలను అద్దంపై జాతీయ జెండాను పోలి ఉండే విధంగా అతికించి అబ్బురపరిచారు దండేపల్లి మండలం ధర్మరావుపేటకు చెందిన కొల్లూరి రమేశ్. రమేశ్ జొన్నలను తీసుకుని వాటికి జెండాకు సంబంధించిన మూడు రంగులు అద్దారు. అనంతరం ఒక అద్దంపై జెండా కొలతలు గీసుకుని అందులో కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగులతో పాటు మధ్యలో నీలి రంగు ధర్మ చక్రం మాదిరిగా రంగుల జొన్నలను అతికించి అందంగా తీర్చిదిద్దారు. దీంతో పాటు రాజ్యాంగ నిర్మాత డా.అంబేడ్కర్ చిత్రాన్ని ఒక అద్దంపై గీసి దీనిపై జొన్నలు అతికించి అందమైన చిత్రాన్ని తయారు చేశారు. అరకిలో జొన్నలతో 10 రోజుల పాటు కష్టపడి ఈవిధంగా జాతీయ జెండా, అంబేడ్కర్ చిత్రాన్ని తయారు చేసినట్లు రమేశ్ తెలిపారు. మంగళవారం వీటిని చూసిన పలువురు రమేశ్‌ను అభినందించారు.

మదినిండా మువ్వన్నెల జెండా

ఏసీసీ(మంచిర్యాల), న్యూస్‌టుడే: ఒంటినిండా నగలు వేసుకున్న వారిని చూస్తుంటాం.. పూర్తిగా బంగారు నగలతోనే దుస్తులను కుట్టించుకుని ధరించిన వ్యక్తులు ఇటీవల అక్కడక్కడ కనిపిస్తున్నారు. వ్యాపారం నిమిత్తం మంచిర్యాల జిల్లాకేంద్రానికి వచ్చిన దిల్లీకి చెందిన ఓ యువకుడు తనకున్న దేశాభిమానాన్ని చొక్కా రూపంలో చూపించారు. మువ్వన్నెల జెండాను చొక్కాగా కుట్టించుకుని ప్రజలను ఆకట్టుకున్నారు. ఆయన్ను ఆప్యాయంగా పలకరిస్తూ సెల్ఫీలు దిగారు. ఆరేళ్లుగా గణతంత్ర, స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ చొక్కాను ధరిస్తున్నానని చెప్పారు. ఎన్నేళ్లయినా చొక్కాను ఇలాగే ధరిస్తానని చెబుతున్నారు.



